జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php
సంపుటి 7 సంచిక 101 | హైదరాబాద్, జూన్ 25 ఆదివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523



## ఎన్నికలకు సిద్ధమవుతోన్న గులాబీ బాస్..

# వారం రోజుల్లోనే అభ్యర్థుల ప్రకటన..?

హైదరాబాద్: గులాబీ బాస్ ఎన్నికలకు సమాయత్తమవు తున్నారు. హ్యాట్రిక్ కొట్టడవే లక్ష్యంగా వ్యూహాత్మకంగా ముందుకు వెళు తున్నారు. ప్రతిపక్షాల ఊహకందని రీతిలో.. పక్కా ప్లాన్‌తో.. ఎన్నికలకు సిద్ధమవుతు న్నారు. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా సర్వేలు నిర్వహించిన సీఎం కేసీఆర్.. అన్నిపార్టీల కంటే ముందుగానే ఎన్నికల అభ్యర్థులను ప్రకటించడానికి సర్వం సిద్ధం చేసుకున్నారు. ఎప్పుడన్నా ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నందున.. ముందుగానే అభ్యర్థుల జాబితాను రెడీ చేశారు. వారం, పది రోజుల్లోనే.. మొత్తం అభ్యర్థులను ప్రకటించేందుకు గులాబీ బాస్ సిద్ధమవుతున్నారు. 2018లో ముందస్తు అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లిన కేసీఆర్.. ప్రభుత్వ రద్దు ప్రకటనతో పాటే.. అభ్యర్థుల పేర్లను కూడా ప్రకటించారు. అప్పుడు ఎన్నికలకు మూడు నెలల ముందే.. ఒకేసారి 105 మంది జాబితాను విడుదల చేయడం సంచలనం సృష్టించింది. అదే తరహాలో.. ఇప్పుడు కూడా.. ఈసారి అసెంబ్లీ ఎన్నికలకు ముందే అభ్యర్థులను ప్రకటించేలా కేసీఆర్ కసరత్తు చేశారు. వారం, పది రోజుల్లోనే.. అందరు అభ్యర్థులను ప్రకటించేందుకు రెడీ అవుతున్నారు. అప్పటిలాగానే ఇప్పుడు కూడా వారం, పదిరోజుల్లో.. మొత్తం 119 మంది అభ్యర్థులను ప్రకటించనున్నారు గులాబీ బాస్. ఇంకా ఈ సారి కూడా ఎలాంటి పొత్తులు లేకుండానే.. సింగిల్‌గానే ఎన్నికలకు వెళ్లేందుకు కేసీఆర్ ప్లాన్ చేశారు. అలానే.. 80 నుంచి 90 శాతం సిట్టింగ్స్‌కే అవకాశం కల్పిస్తున్నారు. ఇక 8 నుంచి 15 మందిని మార్చే ఛాన్స్ ఉంది. సర్వేల ఆధారంగా గులాబీ బాస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.కాగా, ముందుగానే అభ్యర్థులను ప్రకటించడం వెనుక.. గులాబీ బాస్ పెద్ద ప్లానే ఉందట..! వచ్చే ఎన్నికల్లో పోటీ కోసం బీఆర్ఎస్‌లో తీవ్రపోటీ నెలకొనడం, సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో పనిమంతులకే తిరిగి టికెట్ దక్కుతుందని ఇప్పటికే స్పష్టతనిచ్చారు. చివరి నిమిషంలో టిక్కెట్లు ఖరారు చేస్తే అసంతృప్తి ప్రభావం చూపిస్తుంది. ఎన్నికల ముందు.. టికెట్ దక్కని వారు తిరుగుబాటు చేసి రెబల్స్‌గా మారి వేరే పార్టీల్లో చేరిపోవడం, అంతర్గత విబేధాలు లాంటివి సర్వసాధారణమే. అయితే.. ఈసారి ఇలాంటివాటికి చోటివ్వకుండా ఉండేందుకే.. కేసీఆర్.. ముందుగానే వ్యూహాత్మకంగా అభ్యర్థులను ప్రకటించబోతున్నారట. బీఆర్ఎస్ నుంచి ఇతర పార్టీల్లోకి వెళ్లే అవకాశమున్న నేతల జాబితా సిద్ధంగా ఉందని.. వారిని వీలైనంత వరకూ బుజ్జగించడానికి.. లేకపోతే.. వెళ్లిపోయినా ప్రభావం లేకుండా చేయడానికి కేసీఆర్ ప్లాన్ చేసుకుంటున్నారు.

# 30 నుండి పోడు భూముల పట్టాల పంపిణీ



హైదరాబాద్: గిరిజనులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. పోడు భూముల పట్టాల పంపిణీ ప్రారంభానికి ముహూర్తం ఖరారు చేశారు. పోడు భూముల పట్టాల పంపిణీ చేయనున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. నిజానికి జూన్ 24 నుంచే పట్టాల పంపిణీ చేయాలని తొలుత నిర్ణయించారు. కానీ తాజాగా ఈ తేదీని మార్చారు. జూన్ 30వ తేదీ నుంచి పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు.ఈ విషయమై కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. జూన్ 30వ తేదీన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుంచి ప్రారంభించనున్నారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో పట్టాల పంపిణీని చేపట్టనున్నారు. కొన్ని అనివార్య కారణాల వల్ల పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీకి మార్చినట్లు అధికారులు తెలిపారు. నేడు తెలంగాణలో జాతీయ ఎన్నికల కమిటీ రాష్ట్రంలో పర్యటిస్తుండడం, అందుకు సంబంధించి శుక్ర, శనివారాల్లో జిల్లా కలెక్టర్లకు శిక్షణాతరగుతులు నిర్వహస్తుండడం, అదే సందర్భంలో ఈ నెల 29 న బక్రీద్ పండుగ కూడా ఉండడం.. వీటన్నింటీన దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాన్ని జూన్ 30కి మార్చనున్నారు. ఇక 30వ తేదీన ఆసిఫాబాద్ పర్యటన వెళ్లనున్న సీఎం కేసీఆర్.. అసిఫాబాద్ జిల్లా కలక్టరేట్ కార్యాలయం, జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నారు.

# నార్సింగిలో డ్రగ్స్ కలకలం..

## డ్రగ్స్ కొంటూ పట్టుబడ్డ సాకేత్



హైదరాబాద్, : రాజధాని హైదరాబాద్‌లో మాదక ద్రవ్యాల రవాణా సరఫరా యథేచ్ఛగా సాగుతోంది. టాస్క్‌ఫోర్స్ అబ్కారీ నార్కోటిక్ విభాగం అధికారులు నిఘా పెట్టి ఈ అక్రమ దందాకు పాల్పడే వారిని పట్టుకుని కటకటాల వెనక్కు పంపిస్తున్నా ఫలితం లేకుండా పోతోంది. తాజాగా నగర శివార్లలోని సన్ సిటీ వద్ద ఓ విద్యార్థి డ్రగ్స్ తీసుకుంటుండగా నార్సింగి పోలీసులు ఆకస్మిక దాడి చేసి పట్టుకున్నారు. విద్యార్థి నుంచి 5 గ్రాముల ఎండిఎంఎ డ్రగ్స్, 14 ఇన్సులిన్ సిరంజీలు ఓ వెయింగ్ మిషన్‌తో పాటు నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.డ్రగ్స్‌తో పట్టుబడ్డ విద్యార్థి సాకేత్‌గా పోలీసులు గుర్తించారు. ఆంధ్ర ప్రదేశ్ కృష్ణా జిల్లాలోని గన్నవరం ప్రాంతానికి చెందిన వారని పోలీసులు చెప్పారు. బెంగుళూరులో డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు అనుమానిస్తున్నారు. డ్రగ్స్‌ను రాజేంద్రనగర్ ప్రాంతంలో విక్రయించడానికి వచ్చి పోలీసులకు సాకేత్ చిక్కాడు. ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు. డ్రగ్స్ ఎవరికి విక్రయించడానికి వచ్చాడు బెంగుళూరులో సాకేత్‌కు డ్రగ్స్ ఎవరు ఇచ్చారు అనే కోణంలో నార్సింగీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మణిపూర్‌లో ఆగని హింస

## మంత్రి గోడౌన్‌కు నిప్పంటించిన ఆందోళనకారులు



ఇంఫాల్ : ఇరు వర్గాల ఘర్షణలతో ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మే 3 నుంచి భగ్గుమంటూనే ఉంది. కుకీ వర్గాల మధ్య చెలరేగిన ఘర్షణలతో నెలకొన్న ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. ఇంఫాల్ తూర్పు జిల్లాల్లోని చింగరేల్‌లో మణిపూర్ మంత్రి ఎల్ సుసింద్రో ప్రైవేట్ గోడౌన్‌కు కొందరు నిప్పంటించారు. శుక్రవారం రాత్రి ఆందోళనకారులు ఈ గోడౌన్‌కు నిప్పంటించడంతో ఇది పూర్తిగా దగ్ధమైందని పోలీసులు తెలిపారు. ఇదే జిల్లాలోని ఖురై ప్రాంతంలో మణిపూర్ ఆహార శాఖ మంత్రి నివాసానికి కొందరు నిప్పంఇంచే ప్రయత్నం చేశారు. (మిగతా 2లో..)

# ప్రతీనెలా నాలుగో శనివారం 'నో బ్యాగ్ డే'



**తెలంగాణ విద్యాశాఖ** : ఈ విద్యా సంవత్సరం తెలంగాణలోని అన్ని పాఠశాలల్లో ప్రతీనెలా నాలుగో శనివారం 'నో బ్యాగ్ డే' ను అమలు చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులకు మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు, స్కూలు పిల్లల పుస్తకాల భారాన్ని తగ్గించేందుకు 'నో బ్యాగ్ డే' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు విద్యాశాఖ తెలిపింది. విద్యార్థులపై ఒత్తిడి, బ్యాగుల భారం తగ్గించడంలో భాగంగా ప్రతి నాలుగో శనివారం నో బ్యాగ్ డేగా అమలు చేస్తామని అధికారులు తెలిపారు. (మిగతా 2లో..)

## తెలంగాణలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు..

# కేంద్ర సాయం కావాలే..

## హర్దీప్ సింగ్‌తో కేటీఆర్ భేటీ



హైదరాబాద్: మంత్రి కేటీఆర్ ఢిల్లీ టూర్‌లో ఉన్నారు. రెండ్రోజులుగా ఆయన కేంద్ర ప్రభుత్వ పెద్దలను, పలువురు మంత్రులతో వరుసగా భేటీ అవుతున్నారు. కాగా, శనివారం రాష్ట్ర ప్రభుత్వం తరపున పలు అంశాలకు సంబంధించిన విజ్ఞప్తులను కేంద్రం మంత్రి హర్దీప్ సింగ్ పూరికి అందించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని కేటీఆర్ కోరారు. లకిడికపూల్ నుంచి బిహెచ్ఇఎల్ వరకు 26 కిలోమీటర్లు, నాగోల్ నుంచి ఎల్బీనగర్ వరకు ఐదు కిలోమీటర్ల మెట్రోకు ఆమోదంతో పాటు కేంద్రం ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మాదిరి పట్టణ పేదల కోసం ప్రత్యేకంగా ఉపాధి హామీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా అమలులోకి తీసుకురావాలని మరొక ప్రతిపాదనను కూడా కేంద్రానికి మంత్రి కేటీఆర్ అందజేసినట్టు తెలుస్తోంది. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగర పరిధిలో చేపట్టిన మిస్సింగ్, లింకు రోడ్ల కార్యక్రమాలు విజయవంతంగా నడుస్తున్నాయని, ఇప్పటికే 22 మిస్సింగ్ లింక్ రోడ్లను పూర్తి చేశామని.. మరో 17 రోడ్ల నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి కావచ్చాయని కేటీఆర్ తెలిపారు. ఇదేవిధంగా అవుటర్ రింగ్ రోడ్డు నుంచి పరిసర పురపాలికలకు మొత్తం 104 అదనపు కారిడార్లను నిర్మించేందుకు దాదాపు 2400 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని, ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం సుమారు 800 కోట్ల రూపాయలను ఈ ప్రాజెక్టు కోసం కేటాయించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలో పారిశుధ్య కార్యక్రమాలు ముఖ్యంగా ఇప్పటికే పేరుకుపోయిన చెత్తను శుద్ధి చేయడంతో పాటు చెత్తను తరలించేందుకు అవసరమైన వాహనాల ప్రోక్యూర్మెంట్ కోసం, ట్రాన్స్ఫర్ స్టేషన్ ల నిర్మాణం వంటి వివిధ కార్యక్రమాల కోసం స్వచ్ఛ భారత్ మిషన్ లేదా ఇతర కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం కింద 400 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. 3050 కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎయిర్పోర్ట్ ఎక్స్ప్రెస్ వే నిర్మాణానికి 15శాతం నిధులను కేంద్రం అందించాలని ఇందుకోసం 450 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేసినట్టు సమాచారం. హైదరాబాద్ నగర పరిధిలో చేపడుతున్న ఎస్టిపిల నిర్మాణ ఖర్చు దాదాపు 3722 కోట్ల రూపాయలు అని ఇందులో కనీసం 20 శాతం 744 కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం అందించాలని తన నివేదికలో వెల్లడించారు. (మిగతా 2లో..)



## కేంద్ర సాయం కావాలే..

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నిర్దేశించిన సిటిజన్ సెంట్రిక్ రిఫార్మ్స్ కింద బయో మైనింగ్, మానవ వ్యర్థాల శుద్ధి ప్లాంట్ల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను చేపట్టిందని వీటి అన్నింటి కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పురపాలికల్లో చేపడుతున్న కార్యక్రమాలకు మొత్తంగా 3777 కోట్ల రూపాయల ఖర్చు అవుతుందని ఇందులో 750 కోట్ల రూపాయలను కేంద్రం ఆర్థిక సాయం చేయాలి అన్నారు. కాగా, తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన శానిటేషన్ హబ్ కార్యక్రమం పైన కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి ప్రశంసలు కురిపించారు. ఇట్లాంటి వినూత్నమైన ఆలోచనలతో కూడిన శానిటేషన్ హబ్ వలన పురపాలక అభివృద్ధిలో అనేక సవాళ్లకు సమాధానం దొరుకుతుందన్నారు. ఈ అంశం పైన తెలంగాణ రాష్ట్రం తన నమూనాను, ఆలోచనలను పంచుకోవాలని హర్దీప్ సింగ్ పూరి కోరారు. త్వరలోనే తన మంత్రిత్వ శాఖ ఢిల్లీలో ఏర్పాటు చేసే సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలతో కూడిన ప్రజెంటేషన్ ఇవ్వాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం పురపాలక శాఖ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఎస్ ఆర్ డి పి, లింకు రోడ్లు, పారిశుద్ధ్యరంగంలో చేపట్టిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ వంటి అర్బన్ డెవలప్మెంట్ కార్యక్రమాలను స్వయంగా పరిశీలించేందుకు హైదరాబాద్ రావాలని కేంద్ర మంత్రిని కేటీఆర్ ఆహ్వానించారు.

## ప్రతీనెలా నాలుగో శనివారం 'నో బ్యాగ్ డే'

(మొదటి పేజీ తరువాయి)

ప్రతీ నాలుగో శనివారం 28 రకాల కార్యకలాపాలు...

పాఠశాల విద్యా శాఖకు చెందిన స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ 1 నుండి 10వ తరగతి విద్యార్థుల కోసం 10 బ్యాగ్‌లెస్ రోజుల కోసం హ్యాండ్‌అవుట్‌తో ముందుకు వచ్చింది. ఇది ప్రతి నాలుగవ శనివారం చేపట్టాల్సిన కార్యక్రమాలను పేర్కొంది. వీటిలో 28 రకాల కార్యకలాపాలు ఉన్నాయి, వాటిని వారి సామర్థ్యాన్ని బట్టి ఉపయోగించుకునే అవకాశం ఇవ్వబడింది.

**పలు కార్యకలాపాలు...**

ఈ 28 కార్యకలాపాల్లో ... మ్యూజియంలు, చారిత్రక ప్రదేశాలు, గ్రామ పంచాయతీల వంటి కార్యాలయాల సందర్శనలు, సైన్స్ ప్రయోగాలు, డూడ్లింగ్, మోడల్ అసెంబ్లీ, మోడల్ ఎలక్షన్స్ వంటి ఇండోర్ కార్యకలాపాలు, పాఠశాలల్లో వివిధ విషయాలను నేర్చుకోవడం వంటివి ఉంటాయి. దీని ప్రకారం.. ప్రైమరీ విభాగంలో షో టైమ్, ఫన్ స్టేషన్, క్రియేటివ్ సర్కిల్ అనే మూడు సెషన్లు ఉంటాయి. 1వ, 2వ తరగతి విద్యార్థులు తమ కుటుంబం గురించి మాట్లాడాలని, కుటుంబ సభ్యులలో ఒకరిలా నటించాలని, కమ్యూనికేషన్ స్కిల్స్, సృజనాత్మకతను పెంపొందించుకునే ఈ సెషన్‌లలో భాగంగా కుటుంబ సభ్యుని స్కెచ్‌ని గీయాలని కోరతారు.

**3 నుండి 5 వ తరగతి విద్యార్థులకు కార్యాచరణ...**

3 నుండి 5వ తరగతి విద్యార్థులకు కార్యాచరణ ఆధారిత అభ్యాసంలో భాగంగా, జీవనోపాధిపై ఒక థీమ్ అభివఅద్ధి చేయబడింది. ఇక్కడ వారు వఅత్తిలో ఉపయోగించే పనిముట్లను గీయాలని, వారికి నచ్చిన వఅత్తిపై మాట్లాడాలని, పని చేయాలని కోరారు. సెకండరీ స్థాయి 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు, కుటుంబ బడ్జెట్ సర్వేతోపాటు పోస్ట్ ఆఫీస్, నిర్మాణ స్థలాలు, రేషన్ షాపుల సందర్శనలతో సహా ఫీల్డ్ విజిట్‌లు, మోడల్ అసెంబ్లీ, మోడల్ ఎలక్షన్, అవుట్‌డోర్, ఇండోర్ కార్యకలాపాలు ఉన్నాయి. అంతేకాకుండా.. సెకండరీ స్కూల్ స్థాయి విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన ప్రాథమిక అంశాలు, దాని అప్లికేషన్లు, కెరీర్ అవకాశాలను కూడా పరిచయం చేయనున్నారు.

## మణిపూర్‌లో ఆగని హింస

(మొదటి పేజీ తరువాయి)

సకాలంలో పోలీసులు వీరిని అడ్డగించడంతో వారి ప్రయత్నం విఫలమైంది. మంత్రి నివాసం నుంచి ఆందోళనకారులను చెద్దరగొట్టేందుకు పోలీసులు పలు మార్లు భాష్ప వాయు గోళాలను ప్రయోగించారు. ఈ ఘటనల్లో ఎవరికి ప్రాణ నష్టం వాటిల్లకపోవడంతో పోలీసులు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. రాష్ట్రంలో హింసాత్మక ఘటనలతో నిరాశ్రయులైన వారికి ఇండ్లను నిర్మించేందుకు అవసరమైన స్థలాలను మణిపూర్ సీఎం బీరెన్ సింగ్ పరిశీలించిన కొద్దిసేపటికే మంత్రి గోడౌన్, నివాసంపై దాడులు జరగడం విశేషం. మణిపూర్‌లో అల్లర్లు, అలజడి నెలకొన్నప్పటి నుంచి రాష్ట్ర మంత్రి నెంచ కిపెన్ అధికార నివాసానికి జూన్ 14 కొందరు నిప్పంటించారు. మరుసటి రోజు కేంద్ర మంత్రి ఆర్‌కే రంజన్ సింగ్ నివాసంపై దాడిచేసిన దుండగలు ఆయన ఇంటిని దగ్ధం చేసేందుకు ప్రయత్నించారు. మణిపూర్‌లో మెయిటీ, కుకీ వర్గాల మధ్య చెలరేగిన అల్లర్లలో ఇప్పటివరకూ వంద మందికి పైగా మరణించగా, పెద్దసంఖ్యలో ఇండ్లు దగ్ధమయ్యాయి. తమకు ఎస్టీ హెూదా కల్పించాలన్న మెయిటీ వర్గీయులు డిమాండ్‌ను వ్యతిరేకిస్తూ మే 3న గిరిజన సంఘీభావ మార్చ్ జరిగినప్పటి నుంచి అల్లర్లు చెలరేగాయి.

### మృతి చెందిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక చేయూత



శంకరపట్నం జూన్ 24 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం మెట్టుపల్లి గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ (35) అనే ఆటో డ్రైవర్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. అయితే కడు పేదరికంలో ఉన్న మృతుడి కుటుంబానికి గ్రామస్తులు అండగా నిలిచారు. సోషల్ మీడియాలో వివిధ మాధ్యమాల ద్వారా మృతుడి భార్య గుర్రం స్వప్న అకౌంట్ కి గ్రామస్తులు, స్నేహితులు, 70 వేల రూపాయలను పంపించి ఆర్థికంగా సాయం చేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.

# స్వర్ణ చరిత్రను లిఖిస్తున్న లలితా జ్యువెల్లరి!

**నెల్లూరులో 50వ షోరూం మైలురాయిని తాకుతున్న 'కిరణ్ సామ్రాజ్యం'**

**ఒకేరోజు నెల్లూరు, సూళ్లూరుపేట, గూడూరులో మూడు షోరూంల ప్రారంభం!**

**తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలు**



**ఈ ప్రయాణం ఎంతో మహత్తరమైనది. 15 ఏళ్లలో పట్టుదలతో మొదలైన నా బంగారు బాట.. ఎన్నెన్నో అనుభవాలను, పాఠాలను నేర్పుతూ ఈ రోజు 50 వ షోరూం అనే గొప్ప మైలురాయికి చేర్చింది! ఈ ప్రయాణంలో అడుగడుగునా నన్ను ప్రోత్సహిస్తూ ఈ స్థాయికి చేర్చిన నా విలువైన కస్టమర్లకు మనసారా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నా!**

**– డాక్టర్ ఎం.కిరణ్ కుమార్**

నెల్లూరు, ప్రజాపాలన ప్రతినిధి: 39 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి ఇప్పుడు ఎంతో ప్రతిష్టాత్మకమైన 50వ షోరూంను నెల్లూరులో ప్రారంభిస్తోంది. అంతేకాకుండా ఒకేరోజు నెల్లూరు, సూళ్లూరుపేట, గూడూరులో ఒకేసారి మూడు షోరూంలను ఈనెల 24న ప్రారంభిస్తుండటం విశేషం. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆధరణను పొందింది లలితా జ్యువెల్లరి. అన్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశంతో, వినియోగదారుల ఆశీస్సులతో ముందుకెల్తోంది. 'వైజాగ్, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, భీమవరం, కాకినాడ, చిత్తూరు, గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, గాజువాక, విజయనగరం, అనకాపల్లి, అనంతపురం, ఒంగోలు, నరసారావుపేట, నిజామాబాద్, హైదరాబాద్లోని కూకట్పల్లి, సోమాజిగూడ, దిల్సుఖ్నగర్, చందానగర్ షోరూంలకు ప్రజల నుంచి దక్కిన విశేష ఆధరణ అమోఘమైనది. అందువల్లే ఇప్పుడు గూడూరు, సూళ్లూరుపేటతో పాటు నేను పెరిగిన నెల్లూరులో 50వ షోరూంను ప్రారంభిస్తుండటం ఎంతో ఆనందంగా ఉంది. నెల్లూరు షోరూంను నా కుమార్తెలు భక్తి కిరణ్, భవ్య కిరణ్ చే ప్రారంభించుకుంటున్నా. మీ ఆశీస్సులు ఎప్పటికి నాపై ఇలాగే ఉండాలని కోరుకుంటూ ఆహ్వానం పలుకుతున్నా'' అని చెబుతున్నారు. చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. ఎం.కిరణ్ కుమార్.

# వామపక్షాలు ఏ గట్టునుంటారో...?

హైదరాబాద్, జూన్ 24, :"పోరాటాలకు అడ్డా అయిన తెలంగాణ గడ్డపై భారతీయ జనతా పార్టీని నిలువరించడమే మా ప్రధాన లక్ష్యం. భేషజాలకు పోకుండా ఆ పార్టీని అడ్డుకునే శక్తి ఉన్న ఏ పార్టీకైనా మద్దతిస్తాం...." అని మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా వామపక్ష పార్టీలు బీఆర్ఎస్‌కు భేషరతుగా బాసటగా నిలిచాయి. వామపక్షాలు కోరుకున్న విధంగానే మునుగోడులో బీజేపీకి భంగపాటు ఎదురైన తర్వాత సీపీఐ(ఎం), సీపీఐ పార్టీలకు అసలు సిసలైన పరీక్ష మొదలయ్యింది. మునుగోడులో బీఆర్ఎస్ విజయం తమ మద్దతు వల్లే సాధ్యమయ్యిందని వామపక్ష పార్టీలు ఏకధాటిగా ప్రచారం చేసుకున్నాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో ఉనికి కోల్పోయిన వామపక్షాలకు మునుగోడు విజయం ఊపిరి పోసిందని, ఇక తెలంగాణలో పునర్వైభవం పొందుతామనే ఆ పార్టీల నేతల ఆశలు ప్రస్తుత రాజకీయ పరిణామాలతో ఆవిరవుతున్నాయి. మునుగోడు విజయంతో రాష్ట్రంలో రాజకీయంగా బలపడు దామనుకున్న వామపక్షాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇతర విధాలుగా సహాయసహకారాలు అందిస్తున్నా రాబోయే ఎన్నికల్లో టికెట్ల విషయంలో మాత్రం ఆచితూచి అడుగులేస్తుండడంతో వామపక్ష పార్టీలకు కేసీఆర్ వ్యూహాలు అంతుచిక్కడం లేదు. ఆరు నెలల్లో జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు అన్ని పార్టీలు సర్వశక్తులతో సిద్ధమవుతుంటే వామపక్ష పార్టీలు మాత్రం కేసీఆర్ పిలుపు కోసం ఎదురు చూస్తుండడం రాజకీయ విశ్లేషకులను ఆశ్చర్య పరుస్తోంది. రాష్ట్రం నలుమూలల బలమైన క్యాడర్ కలిగున్న వామపక్షాలు పొత్తులో భాగంగా బీఆర్ఎస్ ఏయే సీట్లు కేటాయిస్తుందో మల్లగుల్లాలు పడడం వారి రాజకీయ మనుగడకే ప్రశ్నార్థకంగా మారనుంది. ప్రత్యేక తెలంగాణ మలి ఉద్యమం వామపక్షాలలో గందరగోళం నింపింది. సీపీఐ(ఎం), సీపీఐ పార్టీలు చెరో బాటలో పయనించాయి. సీపీఐ(ఎం) భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కట్టుబడగా, సీపీఐ ప్రత్యేక తెలంగాణకు మద్దతిచ్చింది. ప్రత్యేక రాష్ట్రం సెంటిమెంట్‌తో పార్టీ క్యాడర్ చిన్నాభిన్నం కావడంతో ముఖ్యంగా సీపీఐ(ఎం)కు తెలంగాణలో రాజకీయంగా గట్టి ఎదురు దెబ్బే తగిలింది. 2014లో ప్రత్యేక రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో సీపీఐ(ఎం) భద్రాచలంలో, సీపీఐ దేవరకొండలో విజయం సాధించగా, అనంతరం సీపీఐ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ రమావత్ బీఆర్ఎస్ పక్షాన చేరారు2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ నేతృత్వంలోని మహాకూటమితో కలిసి బరిలోకి దిగినా సీపీఐకి భంగపాటు తప్పలేదు. సీపీఐ(ఎం) వ్యూహాలు మరో విధంగా సాగాయి. సీపీఐ(ఎం) ఎన్నికల ముందు పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మహాజన పాదయాత్ర చేపట్టింది. పాదయాత్రలో వచ్చిన స్పందనతో తమకు మళ్లీ మంచిరోజులొచ్చాయని ఉబ్బితబ్బిపోయిన సీపీఐ(ఎం) ఇకపై స్వశక్తిగా బలపడాలనే తలంపుతో తమకు సానుకూలమైన పక్షాలను కలుపుకొని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) పేరిట ఒక ప్రత్యేక కూటమి ఏర్పాటు చేసి గత అసెంబ్లీ ఎన్నికల్లో చేతులు కాల్చుకుందిరెండు ఎన్నికల్లో ఎవరి మార్గాల్లో వారు పయనించి తలబొప్పికట్టించుకొని ఇకమీదట కలిసికట్టుగా ఉండాలని నిర్ణయించుకొని కొనసాగుతున్న వేళ మునుగోడు ఉప ఎన్నికలు వారికి ఒక వరంగా వచ్చాయి. మునుగోడు ఉప ఎన్నికల ఫలితాలతో బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకొని టికెట్లపై బేరసారాలు చేయవచ్చునుకుని వామపక్షాలు భావించాయి. కానీ కేసీఆర్ ఆచితూచి వ్యవహరిస్తుండడంతో సీపీఐ(ఎం), సీపీఐ పార్టీలలో ఒకింత గందరగోళం నెలకొని పార్టీ కార్యకర్తలలో రోజురోజుకు అసహనం పెరుగుతోంది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రీత్యా వామపక్షాలలో ప్రధానంగా సీపీఐ(ఎం)లో ఏర్పడ్డ గందరగోళం ఇంకా కొనసాగుతుండడంపై వామపక్షాల కార్యకర్తలతో పాటు పార్టీ సానుభూతిపరుల్లో కూడా నైరాశ్యం నెలకొంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందని మానసికంగా సిద్దమైన వామపక్షాల యంత్రాంగం అందుకు సమాయత్తమవుతున్న వేళలో కేసీఆర్ ఎత్తుగడలు వామపక్షాలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. బీఆర్ఎస్‌తో పొత్తులో భాగంగా పదిహేను సీట్ల వరకు డిమాండ్ చేయాలని వామపక్షాలు ప్రణాళికలు రూపొంచించుకున్నట్టు మొదట్లో ప్రచారం జరిగింది. కాలక్రమేణ ఆ డిమాండ్ ఒకసారి పది స్థానాలకి, మరోసారి అరడజను స్థానాలకు పరిమితమయినట్టు వార్తలొచ్చినా, చివరికి ఉభయ పార్టీల ప్రధాన నేతలకు చెందిన రెండు స్థానాలపైన అయినా అవగాహన కుదురుతుందా అనే ప్రశ్నలొస్తున్నాయి. బీఆర్ఎస్‌లోనే టికెట్ల కోసం అంతర్గతంగా తీవ్ర పోటీ నెలకొని ఉండడంతో కేసీఆర్ వామపక్షాల కోసం ఆలోచిస్తారనుకోవడం ఊహాజనితమని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అదీగాక వామపక్షాలు పట్టున్న ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్‌లో టికెట్ల కోసం సిగపట్లు నడుస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణలో ఎన్నికలు భారీ ఖర్చులతో కూడికొని ఉండడంతో కేసీఆర్ వామపక్షాలకు పొత్తులో భాగంగా వారికి అసెంబ్లీ సీట్ల కేటాయింపుపై ఆసక్తిగా లేరని, భవిష్యత్తులో చెరో ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించవచ్చనే ప్రచారం జరుగుతున్నా దీనిపై ఇటు బీఆర్ఎస్, అటు వామపక్షాలు స్పందించ లేదు. మరోవైపు బీఆర్ఎస్‌తో పొత్తులపై కేసీఆర్‌తో ప్రత్యక్షంగా చర్చించేందుకు సీపీఎం, సీపీఐ పార్టీలు సిద్ధమవుతున్న వేళ వామపక్షాలు పోటీ చేయాలనుకుంటున్న పట్టున్న బెల్లంపల్లి, హుస్నాబాద్ వంటి స్థానాల్లో మంత్రి కేటీఆర్ పర్యటించి సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునివ్వడంతో వామపక్షాలు ఖంగుతిన్నాయి. ఇదే వాతావరణం పలు నియోజకవర్గాలలో కూడా ఉండడంతో కేసీఆర్‌పై వామపక్షాల్లో పలు అనుమానాలు మొదలయ్యాయి. కేసీఆర్‌కు తెలియకుండానే కేటీఆర్ ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారా..? లేక వామపక్షాలను పట్టించుకోవడం లేదా..? అనే సందేహాలు సీపీఐ, సీపీఐ(ఎం) వర్గాల్లో మొదలయ్యాయి. ఇప్పటికైనా ఎదురుచూపులు చూడకుండా పొత్తులపై తాడోపేడో తేల్చుకోవాని సీపీఐ(ఎం), సీపీఐ కిందస్థాయి కార్యకర్తలు అగ్రనేతలపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. బీజేపీ విస్తరణను అడ్డుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్‌కు మద్దతిస్తున్నామని వామపక్షాలు గతంలో చెప్పుకున్నా, రాష్ట్రంలో ప్రస్తుతం మారుతున్న రాజకీయ పరిస్థితులతో వామపక్షాలకు పలు సవాళ్ల ఎదురవుతున్నాయి. దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో, గ్రేటర్ ఎన్నికల్లో పుంజుకున్న బీజేపీ రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయంగా గతంలో కనిపించినా... మునుగోడు ఉప ఎన్నికల ఫలితం, కర్ణాటక అసెంబ్లీ ఫలితాల అనంతరం ఇక్కడ బీజేపీ చతికిలపడడంతో, ఆ స్థానంలో కాంగ్రెస్ బలపడుతోంది. ఈ పరిణామాల మధ్య బీజేపీకి వ్యతిరేకంగా బీఆర్ఎస్‌కు చేదోడుగా ఉంటున్నామని చెప్పుకుంటున్న వామపక్షాలు ఇప్పుడు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా అడుగులు వేస్తాయా..? దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీని అడ్డుకునేందుకు వామపక్షాలతో సహా పలు పార్టీలు కాంగ్రెస్‌తో ఒక అవగాహనకు సిద్ధమవుతూ నిర్వహించిన ప్రతిపక్షాల ఐక్యతా సమావేశానికి బీఆర్ఎస్‌ను ఆహ్వానించలేదు. ఈ రాజకీయ పరిణామాల వేళ స్థానిక సీపీఎం, సీపీఐ తెలంగాణలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్‌తో జతకడుతాయా..? లేదా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో కలిసి నడుస్తాయా..? లేదా జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌తో, రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో దోస్తీ చేస్తారా..? లేదా ఒంటరిగా పోటీ చేస్తాయా..? అని రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. వామపక్షాల చరిత్రలో చారిత్రక తప్పిదాలనేవి ఒక పరిపాటిగా మారాయి. తమ సొంత బలంతో పార్టీ నిర్మాణం, ఎన్నికల్లో పోరాడటం అంశాలపై అస్త్రసన్యాసం చేస్తున్నాయి. రాష్ట్రంలో పాలక బీఆర్ఎస్ నియంత పోకడలపై, అవినీతిపై, ప్రజా సంక్షేమ పథకాలలో అవకతవకలపై పలు విమర్శలున్నాయి. ప్రజా పోరాటమే లక్ష్యంగా చెప్పుకునే వామపక్షాలు ఉద్యమాలను వదిలేసి బీజేపీ బూచిని చూపిస్తూ ఎవరో ఒకరి పంచన చేరడం అలవాటుగా మారింది. మునుగోడు ఎన్నికల ముందు రాష్ట్రంలో అనేక ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించిన వామపక్షాలు, అనంతరం రాష్ట్ర ప్రభుత్వం కంటే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగానే పెద్ద ఎత్తున ఉద్యమించడం ఇక్కడ గమనార్హం. రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రకటనలకే పరిమితమైన ఈ వామపక్షాలు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాత్రం భారీ నిరసనలు చేపడుతున్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజా వ్యతిరేక విధానాలను చేపడితే వాటిని ఎండగట్టడంలో వివక్ష ఉండకూడదని పలు సంఘాలు అభిప్రాయ పడుతున్నాయి. ప్రజాహితమే మా లక్ష్యం అని చెప్పుకునే వామపక్షాలు అవకాశవాద రాజకీయాల కోసం రాజీ పడకుండా ప్రజాపక్షం వైపు ఉంటారా..? లేదా ఎన్నికలే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకొని అనంతరం మరో చారిత్రక తప్పిదమంటారా..? కాలమే నిర్ణయిస్తుంది

## వాహనాల పెండింగ్ చలానా పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న రూరల్ ఎస్సై ఎండి ఉఫాతుల్ రఫీ



మధిర, జూన్ 24 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని సిరిపురం వద్ద వివిధ వాహనాలపై ఎక్కువ చలానాలు పెండింగ్లో ఉ ండటంపై వాహనదారులకు అవగాహన కలిగిస్తూ ఎక్కువ చాలానాలు పెండింగ్ ఉన్న వాహనాలు వెంటనే చెల్లించవలసిందిగా వాహనదారులకు రూరల్ ఎస్సై ఎండీ ఉఫాతుల్ రఫీ మరియు వారి సిబ్బంది సూచించారు.

## మెట్టుపల్లి ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన డీఈవో



శంకరపట్నం జూన్ 24 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం మెట్టుపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలలో శనివారం జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను సందర్శించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ హాజరుపై అవగాహన కల్పించారు. అనంతరం 9,10 వ తరగతిలో విద్యా బోధన విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను ఒక్కొక్కరిగా పరిశీలించారు. విద్యార్థులందరికీ ధారాళంగా చదువు రావాలని, విద్యార్థులను కొన్ని గ్రూపులుగా విభజించి ఒక్కో గ్రూపుని ఒక్కో అధ్యాపకుడు ప్రత్యేక శ్రద్ధతో మెరుగైన విద్యా బోధనలు చేయాలని సూచించారు.

## ఏఐఎస్ఎఫ్ శిక్షణా తరగతుల కరపత్రాన్ని ఆవిష్కరించిన కనకం సాగర్



శంకరపట్నం జూన్ 24 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కనకం సాగర్ చలో... బోడుప్పల్ అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈనెల 26 నుంచి 28 వరకు మూడు రోజులపాటు మేడ్చల్ జిల్లా బోడుప్పల్లో జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్య, విజ్ఞాన, రాజకీయ, శిక్షణ తరగతులకు మండల కేంద్రం నుంచి ఎక్కువమంది హాజరు కావాలని సాగర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, విద్యార్థి సంఘ నాయకుడు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత అంబలి పంపిణీ నిలిపివేత



మంచిర్యాల టౌన్, జూన్ 24, ప్రజాపాలన: వేసవిలో ప్రజలకు నిరాటకంగా పంపిణీ చేసిన ప్రేమ్ సాగరన్న ఉచిత అంబలి పంపిణీ కార్యక్రమంకు శనివారం తో ముగింపు పలుకుతున్నట్లు కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ ఎమ్మెల్సీ ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శనివారం వెల్లడించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏప్రిల్ 30వ తేదీ నుండి మంచిర్యాల ఐబీ చౌరస్తా ఆర్టీసీ బస్ స్టాండ్ కూరగాయల మార్కెట్ సి సి సి శ్రీరాంపూర్ లక్సెట్టిపేట కేంద్రాలలో అంబలి పంపిణీ ఏర్పాటు చేశామని అన్నారు. 56 రోజులు లక్షల మందికి జొన్న అంబలి పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. వర్షాకాలం ఆరంభమై రుతుపవనాలు ప్రవేశించడంతో ఉచిత అంబలి పంపిణీ నిలిపివేత నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వేసవిలో ఎంతోమందికి మినరల్ వాటర్ పంపిణీ అనేక కాలనీ లో త్రాగునీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేయడం జరిగిందని అన్నారు. మంచిర్యాల నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా సేవ చేయడానికి కొక్కిరాల రఘుపతి రావు చారిటబుల్ ట్రస్ట్ ముందు వరుసలో ఉంటుందని గుర్తు చేశారు. ఈ సేవా కార్యక్రమాల్లో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రెసిడెంట్ రుక్మిణి ఆధ్వర్యంలో ప్రతిభా సేవా అవార్డ్స్ ప్రధానం..



తల్లాడ(ఖమ్మం), జూన్ 24 (ప్రజాపాలన న్యూస్):ఖమ్మం మునిసిపాలిటీ గట్టయ్య సెంటర్ పరిధిలో గల సమావేశ ప్రాంగణంలో శనివారం మేప్మా వెలుగు ఐకేపీ డ్వాక్రా మహిళలకు మహిళా చట్టాల పై వస్తు వినియోగదారులు పాటించవలసిన నిబంధనలపై పలువురు వక్తలు న్యాయ నిపుణులు ప్లీడర్లు సామాజిక కార్యకర్తలు మునిసిపాలిటీ అధికారులు సలహాలు, సూచనలు అందించారు. బాధిత మహిళలు కొందరు మాట్లాడుతూ మా భర్తలు తాగుడుకు బానిసై ఇతర మహిళల మచ్చులోపడి మమ్ములను వేధిస్తూ పిల్లలకు ఎటువంటి అవసరతలు తీర్చడం లేదని, స్థానిక పోలీస్ తానాలో కేసులు పెట్టిన ఫలితం సూణ్యం ఈ ప్రభుత్వంలో మహిళలకు ఎటువంటి న్యాయం జరగడం లేదూ అంటూ రోదిస్తూ వివరించడం విశేషం.స్పందించిన న్యాయనిపుణులు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధినేతలు మేప్మా మునిసిపాలిటీ అధికారులు ప్రభుత్వం నుండి ఉచితముగా పొందు న్యాయ సేవా కేంద్రాల వివరాలు అందించి భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైకోర్టు జాతీయ అధ్యక్షుడు సంస్థ అధినేత ఫౌండర్ డాక్టర్ బొడ్డపాటి, దాసు. న్యాయవాదీ అరుణాచాలం సీనియర్ అడ్వకేట్ నరేంద్ర స్వరూప్. అయ్యప్ప .చిరంజీవి, రాజా, కల్లూరు రుక్మిణి, అసిస్టెంట్ కమిషనర్ మల్లీశ్వరి, మేప్మా , డి యమ్ సి,యస్ ,సుజాత.టి యమ్ సి, జి, సుజాత. సి ఓ యస్, రోజా. సల్మా. ద్రౌపది ఉపేంద్ర. టి యల్ యాఫ్, ప్రెసిడెంట్ ,జ్యోతి. టి యల్ యాఫ్ ,ఈ సి నంబర్స్, సుజాత, ఉమా, పద్మా, కొప్పుల నాగమణి, ఎస్తేరు, నిర్మల, నాని, శశి కిరణ్, సి హెచ్ , రామ కోటేశ్వరరావు,ముదిగొండ నాగమణి, యేసు,మురళీ, రవి, రాము, యన్ జీ వో మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ చైర్మన్ ఇశ్నపల్లి శ్రీనివాస్ .డ్వాక్రా మేప్మా ఐకేపీ పలు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఐఐటీ సీట్ సాధించిన ఏర్పుల మల్లికకు ఆర్థిక సాయం

### సాయం అందించిన ఎంపిపి విజయలక్ష్మి రమణ రెడ్డి, జడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి



చేవెళ్ల జూన్ 24,(ప్రజాపాలన):చేవెళ్ల మండలంలోని దామరగిద్ద గ్రామానికి చెందిన ఎర్పుల మల్లిక ఐఐటీ సిట్ సాధించినందుకు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు అభినందించారు.చేవెళ్లఎంపిపి విజయలక్ష్మి రమణ రెడ్డి ఐఐటి సీట్లు సాధించిన మల్లికకు అభినందనలు తెలియజేసి పై చదువుల కోసం 25,000/- ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూఇక పై చదువులకు కావలసిన సహాయం కూడా చేస్తానాన్ని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దామరగిద్ద సర్పంచ్ వెంకటేశం గుప్తా, ఇబ్రహీంపల్లి సర్పంచ్ జంగారెడ్డి, మల్లారెడ్డి,ఈర్లపల్లి మాజీ సర్పంచ్ నర్సిములు,సీనియర్ జర్నలిస్ట్ వెంకటేష్, బాబు, రమేష్, మల్లేష్, రఘు, అంజి, హనోక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్డులు జారీ చేయకుండా కార్డులు ఉన్నవారికి ఇల్లు ఇస్తాం అనడం విడ్డూరంగా ఉంది



బోనకల్, జూన్ 24 ప్రజా పాలన ప్రతినిధి:కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టకుండా గృహలక్ష్మి పథకానికి సంబంధించి ప్రభుత్వం గైడ్లైన్స్ విడుదల చేయడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు ప్రభుత్వ తీరును తీవ్రంగా ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం అసత్యపు హామీలతో అధికారులకు వచ్చి రెండు పర్యాయాలు అవుతున్న నేటి వరకు ఏ ఒక్కరికి రేషన్ కార్డు అందించిన దాఖలాలు లేవని అన్నారు. కొత్త రేషన్ కార్డులు జారీ ప్రక్రియ చేపట్టకుండా గృహలక్ష్మి పథకానికి సంబంధించి గైడ్లైన్స్ విడుదల చేయడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. గృహలక్ష్మి పథకంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న వారే అర్హులని ప్రకటించారు కానీ గత నాలుగైదు సంవత్సరాలుగా కార్డు లేక కొన్ని లక్షల కుటుంబాలు ఎదురుచూస్తున్నాయని మరి వారి సంగతి ఏంటో ప్రభుత్వమే చెప్పాలని ప్రశ్నించారు.ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టిన అనంతరమే గృహలక్ష్మి పథకాన్ని పేదలకు అందించాలని ఆయన సూచించారు.

## ఎర్పుల మాల్లికకు ఆర్థిక సహాయం చేసిన జడ్పీటీసీ మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి



చేవెళ్ల జూన్ 24 (ప్రజాపాలన):చేవెళ్ల మండలంలోని దామరగిద్ద గ్రామానికి చెందిన ఎర్పుల మల్లిక కు ఐఐటీ సిట్ సాధించినందుకు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో జడ్పీటీసీ సభ్యులు మర్పల్లి మాలతి కృష్ణ రెడ్డి, కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి కోసం ఆటో నడుపుకుంటూన్న ఎర్పుల నర్సిములు కూతురు ఎర్పుల మల్లిక ను సన్మాంచి ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు అంజయ్య, మల్లేష్, రామయ్య, కుమార్,ప్రభాకర్,ఎర్పుల మల్లేష్, రామస్వామి,రాజు,భీంరాజ్,స్వామి,సిద్దిరాజు, పొట్ట దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి: పల్లె స్వరూప




శంకరపట్నం జూన్ 24 ప్రజాపాలన రిపోర్టర్:ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజులపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శంకరపట్నం మండలానికి చెందిన ముదిరాజ్ మహాసభల జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లె స్వరూప మాట్లాడుతూ.. సభలో కౌశిక్ రెడ్డి ముదిరాజ్ కులానికి చెందిన ఓ వ్యక్తిపై పరుష పదజాలంతో ముదిరాజ్ కులాన్ని తీవ్ర దూషణలు చేశాడని, దీనికి కౌశిక్ రెడ్డి వెంటనే బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ముదిరాజ్ లు అంత సంఘటితమై కౌశిక్ రెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం గీతా భవన్ చౌరస్తా వద్ద కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నం మండల కేంద్రంలో గడప గడపకు బిజెపి



శంకరపట్నం జూన్ 24 ప్రజాపాలన రిపోర్టర్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంత్యోదయ స్ఫూర్తి మహా సంపర్క్ కార్యక్రమంలో భాగంగా శనివారం మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 9 సంవత్సరాల సేవా సుపరిపాలన పేదల సంక్షేమంపై మానకొండూరు నియోజకవర్గ ఇన్చార్జ్ గడ్డం నాగరాజు ప్రజలకు వివరిస్తూ గడపగడపకు ప్రచారం చేశారు. మోడీ చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలు, బుక్స్ ప్రజలకు అందజేసారు. నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సుపరిపాలనకు మద్దతుగా 9090902024 నెంబర్ కు ప్రజలు మిస్డ్ కాల్ ఇచ్చి మద్దతు తేలపాలని కొరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, మండల ప్రధాన కార్యదర్శి దాసరపు నరేందర్, ఉపాధ్యక్షుడు పెసర అర్జున్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు సారయ్య, బిజెపి సీనియర్ నాయకులు పలకల రాజిరెడ్డి, అన్నాడి మహేందర్ రెడ్డి, శివారెడ్డి, కార్యదర్శి రాజేందర్, బీజేపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 25, జూన్ 2023

# ఇంతకూ తెలంగాణలో భూస్వాములున్నారా?

'భూస్వాముల స్వీట్ రివెంజ్: రైతు బంధు' పేరుతో కందుకూరి రమేష్ బాబు జూన్ 7న ఆంధ్రజ్యోతిలో రాసిన వ్యాసానికి జవాబుగా జూన్ 14న కొణతం దిలీప్ 'అభూత కల్పనల స్వీట్ రివెంజ్' పేరుతో మరో వ్యాసం రాశారు. ఈ రెండు వ్యాసాల నేపథ్యంలో కొన్ని అంశాలు పరిశీలించాల్సిన అవసరం ఉంది.గ్రామీణ రైతాంగ కుటుంబాల బలహీన ఆర్థిక స్థితి దృష్ట్యా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోసం ముందుకు తెచ్చే ఏ పథకాన్నయినా మనం స్వాగతించవచ్చు. రైతాంగ కుటుంబాల సంక్షేమమే తమ పథకాల ఉద్దేశ్యమని ప్రభుత్వాలు ప్రకటిత లక్ష్యాలలో కూడా రాస్తాయి. కానీ పథకం అమలు కోసం మార్గదర్శకాలు రాసేటప్పుడు మాత్రం పక్కదారిపడతాయి. 'రైతు బంధు'లోనూ అదే జరిగింది.రాష్ట్ర రైతు కుటుంబాలు పేదరికంలో అప్పుల్లో ఉన్నాయి కనుక, ఆయా కుటుంబాలను ఆదుకోవడానికి 2018 ఖరీఫ్ నుంచి ఎకరానికి నాలుగు వేల రూపాయల చొప్పున 'పెట్టుబడి సహాయ పథకం' (విత్తనాలు, దుక్కి, కూలీలు, ఎరువులు) పేరుతో ఈ పథకాన్ని అమలు చేస్తామని మొదటి జీవోలో రాశారు. కానీ ఆచరణలో సాగుచేసే రైతులకు సహాయం కాకుండా, భూమి యజమానుల సహాయ పథకంగా దీనిని మార్చేశారు.అప్పటికే రెవెన్యూ రికార్డులలో అనుభవదారు కాలమ్‌లో ఆ సంవత్సరం వాస్తవ సాగుదారు (కౌలు రైతు) పేరు రాయకుండా, పట్టాదార్ (భూ యాజమాని) పేరే రాసేలా చట్టంలో ప్రభుత్వం మార్పులు తెచ్చింది. ఈ రికార్డుల ఆధారంగా వ్యవసాయం చేసినా చేయకపోయినా భూమి యాజమానికే 'రైతు బంధు' సహాయాన్ని అందించడం ప్రారంభించారు. సాగు అవుతున్న భూములతో పాటు, రికార్డులలో వ్యవసాయ భూములుగా ఉండిన, అప్పటికే వ్యవసాయేతర భూములుగా మారిపోయిన భూములకు, ఎటువంటి భూ పరిమితి లేకుండా వందల ఎకరాలున్న భూస్వాములకు కూడా ఈ పెట్టుబడి సహాయం చేస్తున్నారు. ఈ పథకం వచ్చాక ప్రతి ఏటా సాగు భూముల విస్తీర్ణం పెరిగిపోతూ 2022 వానాకాలం సీజన్ నాటికి 1,48,70,045 ఎకరాలకు చేరింది. పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగిన రైతుల సంఖ్య 65,00,286కు చేరింది. నిజానికి వీటిలో ఎన్ని సాగు భూములో, ఎందరు సాగు చేసే నిజమైన రైతులో ప్రభుత్వంతో సహా ఎవరూ స్పష్టంగా చెప్పగలిగిన స్థితి లేదు.రాష్ట్రంలో సమగ్ర భూ సర్వే జరగలేదు. భూములు ఎవరి చేతుల్లో ఎంత ఉన్నాయో లెక్కే తేల్చలేదు. 2015లో సమగ్ర కుటుంబ సర్వే చేసిన ప్రభుత్వం చేసిన ఏ కులాల చేతుల్లో ఎంత భూమి ఉందో, ఎన్ని కుటుంబాలకు భూమి లేదో అన్న వివరాలను ప్రజల ముందు పెట్టలేదు. భూమి లావాదేవీలు పెద్ద ఎత్తున జరుగుతున్నా, ఎప్పటికప్పుడు భూ యాజమానుల రీసెటిల్మెంట్ జరగడం లేదు. 1973 భూ గరిష్ఠ పరిమితి చట్టం ప్రకారం ఒక కుటుంబం యూనిట్‌గా 18 ఎకరాల మాగాణి, లేదా 54 ఎకరాల మెట్ట భూమికి మించి ఉండడానికి అవకాశం లేదు. కొత్త నీటి పారుదల ప్రాజెక్టుల కింద లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నామని ప్రభుత్వం చెప్పుకుంటున్నది. కానీ మాగాణి, మెట్ట భూముల వర్గీకరణ ఐదేళ్ల కొకసారి కూడా చేయడం లేదు. ఇది చేస్తేనే కదా, భూ గరిష్ఠ పరిమితి చట్టం అమలు చేయగలిగేది, మిగులు భూములు తేలేది.పెన్షన్, రేషన్ కార్డు లాంటి సంక్షేమ పథకాలకు, వారి బ్యాంకు ఖాతాలకు కూడా ఆధార్ లింకు తప్పనిసరి చేసిన ప్రభుత్వం, భూ యాజమనుల, వారి కుటుంబ సభ్యుల పేరుతో ఉన్న భూములకు ఆధార్ నంబరుతో లింకు చేయడం లేదు. ఆ వివరాలను ధరణి పోర్టల్‌లో పేరు ఆధారంగా సెర్చ్ చేసే పద్ధతిలో పారదర్శకంగా ఉంచడం లేదు. రాజకీయ నాయకులు, సినీ కళాకారులు, కాంట్రాక్టర్లు, నల్ల డబ్బు పోగేసుకుంటున్న వ్యాపారులు %--% అందరూ పెద్ద ఎత్తున భూములు కొంటున్నారు. వ్యవసాయంతో సంబంధం లేని, ఎప్పుడూ పొలంలోకి దిగి పని చేయని వృత్తులవాళ్ళు (డాక్టర్లు, న్యాయవాదులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు, టీచర్లు) కూడా పదుల కొద్దీ ఎకరాలను కొనుగోలు చేస్తున్నారు. గ్రామాలలో భూములను తమ చేతుల్లోనే ఉంచుకుని ఇతర దేశాలకు వెళ్ళినవాళ్ళు కూడా వేలమంది ఉన్నారు. వీళ్లందరూ నిజానికి 'భూ స్వాములే' తప్ప, స్థానికంగా ఉండి స్వయంగా పంటలు సాగు చేసే రైతులు కాదు. ఇది కొత్త రకపు భూస్వామ్యం. కానీ, వీళ్లందరూ ఒక హక్కుగా 'రైతు బంధు' పొందుతున్నారు.2022 రైతు బంధు లెక్కల ప్రకారం 9.88 ఎకరాలకు పైనా, 24.78 ఎకరాల లోపు రైతులు 84,588 మంది ఉన్నారు. వీరికి సగటున ఒక్కొక్కరికి 15 ఎకరాల భూమి ఉంటుంది అనుకుంటే, వీళ్ళ చేతిలో 12,68,820 ఎకరాల భూమి ఉంటుంది. 25.79 ఎకరాల పైన ఉన్న రైతులు 5,861 మంది. ఒక్కొక్కరికి కనీసం సగటున 35 ఎకరాల చొప్పున భూమి ఉంటుందని అనుకుంటే వీరి చేతిలో కనీసం 2,05,135 ఎకరాల భూమి ఉన్నట్టు. అంటే కేవలం 90,449 మంది పెద్ద రైతుల చేతిలో కనీసం 14,73,955 ఎకరాల భూమి ఉంది. వీరికి సంవత్సరానికి ఎకరానికి 10,000 చొప్పున రైతు బంధు క్రింద 2022లో అందించిన సహాయం 1473 కోట్ల 95 లక్షల 50 వేల రూపాయలు. అదే సమయంలో 8,54,151 మంది దళిత రైతులకు అందించిన సహాయం 1352 కోట్ల రూపాయలు మాత్రమే. మరో వైపు కౌలు రైతులకు, భూమిపై పట్టా హక్కులు లేని పోడు రైతులకు, మహిళా రైతులకు ఈ పెట్టుబడి సహాయ పథకం అమలు చేయడం లేదు.తెలంగాణ రాష్ట్రంలో కౌలు రైతుల సంఖ్య తక్కువనీ, కౌలుకు చేసేవాళ్ళు ఏటా మారిపోతుంటారనీ, కౌలు రైతులను గుర్తించడం కష్టమనీ, ప్రభుత్వమూ దానికి మద్దతు పలికేవాళ్ళూ వాదిస్తున్నారు. కానీ, ఈ వాదనలు తప్పని రాష్ట్రంలో కౌలు రైతుల స్థితి గురించి రైతు స్వరాజ్య వేదిక నిర్వహించిన అధ్యయన నివేదిక స్పష్టం చేసింది. ఈ సర్వేలో భాగంగా 20 జిల్లాలలో, 34 గ్రామాలలో మొత్తం 7744 మంది రైతులను సర్వే చేస్తే, వారిలో 2753 మంది, అంటే 35.6 శాతం కౌలు రైతులు (కనీసం 22 లక్షల కుటుంబాలు) ఉన్నట్లు తెలిసింది. అంటే రాష్ట్రంలో ప్రతి ముగ్గురు రైతులలో ఒకరు కౌలు సాగు చేస్తున్నవారే. ఈ సర్వేలో 73 శాతం కౌలు రైతులు ఒకే భూమిలో కనీసం మూడు సంవత్సరాలు లేదా అంతకు పైగా సాగు చేస్తున్నట్లు తేలింది. అంతేగాక, 39 శాతం మంది ఐదేళ్ళకు పైగా, 18 శాతం మంది పదేళ్ళకు పైగా ఒకే భూమిలో కౌలు సాగు చేస్తున్నారు. కౌలు రైతుకి, యజమానికి మధ్య సంబంధం ప్రభుత్వం చెబుతున్నంత తాత్కాలికమైనది కాదు. ఆ సంబంధాన్ని గుర్తించి కౌలు రైతుకి గుర్తింపు ఇవ్వడం సాధ్యమే. భూ యజమానులకు కాకుండా, కౌలు రైతులకు సహాయం చేస్తే వాళ్ళ మధ్య మనస్పర్థలు ఏర్పడతాయనే దిలీప్ కొణతం వాదన అర్థరహితం, హాస్యాస్పదం, అన్యాయం. సామాజిక న్యాయాన్ని వ్యతిరేకించే వాళ్ళకు నచ్చచెప్పడం లేదా చట్టప్రకారం వ్యవహరించి అదుపు చేయడం ప్రభుత్వాల బాధ్యత. సమాజంలో సగ భాగం ఉండే మగవాళ్ళ మనోభావాలు దెబ్బ తింటాయని మహిళలపై వివక్షను, హింసను సమర్థిస్తారా? ఆధిపత్య కులాల మనోభావాలు దెబ్బ తింటాయని కుల వివక్షను, హింసను సమర్థిస్తారా? అలాగే భూ యాజమానుల మెప్పు కోసం, కౌలు రైతుల పట్ల అన్యాయాన్ని సమర్థిస్తారా?. అలాగే, రైతు బంధు భూ యజమానులకు ఇవ్వకుండా, కౌలు రైతులకు ఇస్తే యజమానులు తమ భూమిని కౌలుకు ఇవ్వకుండా బీడు పెట్టే అవకాశం ఉందంటూ దిలీప్ మరోవాదన చేశారు. భూమి జీవనోపాధికీ, మనుషుల, పశువుల ఆహార భద్రతకూ, పర్యావరణ పరిరక్షణకూ అవసరమైన ఒక సహజ వనరు. దానిని వృథాగా బీడు పెట్టడాన్ని చట్ట ప్రకారం నేరంగా మారుస్తూ చట్టం చేయాలి. పైగా కౌలు ఆదాయానికి, ఇతర సౌకర్యాలకు అలవాటు పడిన యజమానులు అంత త్వరగా భూములను బీడు పెట్టరు. ప్రభుత్వం, ప్రభుత్వ పక్షపాతులు, కుంటి సాకులు మానుకుని వాస్తవ సాగుదారులకు మాత్రమే రైతు బంధు సహాయం అందించేందుకు విధాన నిర్ణయం చేయాలి. లేనట్లయితే ఇది భూస్వాముల బంధు పథకంగా మిగిలిపోతుంది.

# దళితులను సామాజికంగా... ఆర్థికంగా అణచివేస్తున్న పాలకులు

భారతదేశం ఈనాడు వస్తు కొనుగోలు వికసిత సామర్థ్యంలో మునిగి తేలుతుంది. వస్తువులు అమ్మడంలో మాత్రం బాగా వెనుకబడి ఉంది. దీనికి కారణం ప్రపంచీకరణంలో విస్తరిల్లుతున్న వస్తు వ్యామోహ జీవన సంస్కృతి. ఎవరైతే వస్తువులు విరివిగా కొంటున్నారో వారికి వస్తువులు అమ్మాలనే భావన కలుగుట లేదు. కారణమేమిటంటే మనకి చైనా వలె, జపాన్ వలె, మన వస్తువులు ప్రపంచీకరణ చేయాలనే భావన కలుగుట లేదు. ఆ భావ ప్రేరణ కూడా భారతదేశ ఆర్థికాభివృద్ధికి మూలం అవుతుంది. వ్యాపార, వికాస, సాంస్కృతిక అధ్యయన కేంద్రాలు పెరగాలి. "ఒక మహిళ మొత్తం జీవితంలో నేను ఎన్ని వస్తువులు కొంటున్నాను? దీనిలో నా ఉత్పత్తి సామర్థ్యం ఏమైనా ఉందా?" అని ప్రశ్నించుకోగలగాలి. ఉత్పత్తి అనేది ఒక సాంకేతిక జీవన క్రియ. ఉత్పత్తిలో ఆనందం ఉంది. నేత నేసే స్త్రీలో ఒక చిరునవ్వు కన్పిస్తుంది. ఈ రోజు కంచి, ఉప్పాడ, ధర్మవరం వంటి ప్రాంతాలలో నేయబడిన చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందడానికి కారణం ఉత్పత్తి సామర్థ్యం. ఉత్పత్తి సౌందర్యం. కంచి చీర కంటే కూడా ఉప్పాడ, గద్వాల చీరలలో సొగసు ఎక్కువగా ఉంది. అంటే ఒక వస్తువును తయారు చేయడంలో శిల్ప రహస్యాలు కనిపెట్టాలి. దేశ జనాభాకి తగ్గట్టుగా ఉత్పత్తి సామర్థ్యం భారత దేశంలో పెరగటం లేదు. మన జనాభాకు ప్రతీ సంవత్సరం ఒక కోటీ నలభై లక్షల మంది అదనంగా చేరుతున్నారు. ఈ సంఖ్య ఆస్ట్రేలియా మొత్తం జనాభాకి సమానం. అంటే మనం జనాభాను ఉత్పత్తి చేస్తున్నంతగా సంపదను ఉత్పత్తి చేసుకోలేకపోతున్నాం. జనాభాకి తగిన ఆహార ధాన్యాల పెరుగుదలను కూడా మనం విస్తృతి చేసుకోలేక పోతున్నాం. మనం పౌష్టికాహారానికి సంబంధించిన ధాన్యాలను తక్కువగా పండించి పౌష్టికేతర ధాన్యాలను ఎక్కువగా పండిస్తున్నాం. జొన్నలు, సజ్జలు, ఒరిగలు, కొర్రలు, ధనియాలు, మిరియాలు, జీలకర్ర, మెంతులు వంటివి తక్కువగా పండించుకుంటున్నాం. దానివల్ల మనం సరైన ఎగుమతులు చేసుకోలేకపోతున్నాం. భారతదేశంలో ఎగుమతి సామర్థ్యం తక్కువగా ఉంది. దిగుమతి సామర్థ్యం ఎక్కువగా ఉంది. నిజానికి మనిషికి వస్తు కాంక్ష పెరిగింది. ఈ విషయాన్ని యు.పి.ఐ. మనకు వివరిస్తుంది. యు.పి.ఐ. అంటే 'యునైటెడ్ పేమెంట్ ఇంటర్‌ఫేజ్' అని అర్థం. ఈ సౌకర్యం వల్ల గ్రామాల నుంచి ఎక్కువ వస్తు కొనుగోలు జరుగుతున్నట్లు రిపోర్టులు చెబుతున్నాయి. అంటే గ్రామాలు డిజిటల్ పేమెంట్స్‌లలో ఆసక్తిగా ఉండుటకు కారణం పట్టణాలకు ప్రయాణం కష్టతరం కావడం, అక్కడి షాపులలో వస్తువులకు కూడా అధిక రేట్లు ఉండటం, చూపుడు వేలుతోనే పని అయిపోవడం, బ్యాంకులలో డబ్బుల కోసం గంటలు గంటలు నిలబడే బాధ తగ్గడం, తమ ఫోన్ నుంచి ఆన్‌లైన్ పేమెంట్స్ తోటే అవతల వారికి డబ్బులు చేరడం చాలా సులువై ఉన్నది. అందువల్ల డబ్బులు పంపే విధానం, వస్తువులు కొనే విధానము, వస్తువు ఇంటికి చేరే విధానం అన్నీ సులువుగా ఉన్నాయి. అందువల్ల యు.పి.ఐ. విధానం విస్తృతి చెందుతున్నది. నిజానికి ఇప్పుడు భారతదేశ గ్రామీణ వ్యవస్థలో ఉత్పత్తిని పెంచవలసిన చారిత్రక బాధ్యత మన ముందుకు వచ్చింది. దీనికి దళిత, బహుజన స్త్రీలలో ఉండే ఉత్పత్తి సామర్థ్యాన్ని గుర్తించి వారిని ప్రభుత్వం ప్రోత్సహించడం ద్వారానే ఈ గ్రామీణ పారిశ్రామిక విధానం అభివృద్ధి చెందుతుంది. దేశంలో స్త్రీల నుండి వస్తున్న ఉత్పత్తులు చూస్తే తివాచీలు, శాండిల్ ఉడ్, నూనెలు, సబ్బులు, చేనేత వస్త్రాలు, విత్తనాలు, ఎర్ర చందనం, బేరింగ్‌లు, ప్రత్తి, రసాయనాలు, ఫలాలు, కూరగాయలు, పసుపు, కాఫీ గింజలు, శిల్కు చీరలు, గ్రుడ్లు, గ్రానైట్, శాస్త్ర పరికరాలు, సంగీత వాయిద్యాల విడి భాగాలు, బిస్కెట్లు, బాస్మతి రైస్, అల్లిక వస్త్రాలు, కలంకారీ వస్త్రాలు, కొండపల్లి బొమ్మలు వీటన్నిటినీ ప్రపంచ దేశాలు భారతదేశం నుంచి కోరుతున్నాయి. అయితే మనం ప్రపంచ దేశాలకు అందించలేక పోతున్నాం. ముఖ్యంగా లండన్, కెనడా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా వంటి అనేక దేశాలలో చైనా వస్తువుల కంటే భారతదేశ వస్తువులే ఎక్కువగా ఇష్టపడతారు. అందుకే అంబేద్కర్ వస్తూత్పత్తిలో కులాన్ని నిర్మూలించాలని చెప్పారు. ఎందుకంటే దళిత బహుజన స్త్రీలలో కళా, శ్రమ సమ్మిశ్రితంగా ఉంటాయి. దళిత స్త్రీలు తమ శిల్ప నైపుణ్యాన్ని ప్రతీ ఉత్పత్తిలోనూ కనబరుస్తారు. మార్కెటీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, సరళీకరణ వారి ఉత్పత్తులను ఎగుమతి చేసే యంత్రాంగానికి అవరోధాలు కల్పిస్తున్నాయి. నిజానికి అరిశెలు, బూరెలు, జంతికలు, చెక్కలు, కజ్జికాయలు, పాల సాలికలు, జీడిపప్పు పాకాలు, మినపుండలు, వేరుశనగ ఉండలు, మురుకులు, సాకి ఇవన్నీ చేయటంలో దళిత స్త్రీలు సిద్ధహస్తులు. అయితే స్వగృహ వ్యాపార సంస్థలు వీరి చేతులలో లేవు. వీరు కూలీలుగానే పనిచేస్తున్నారు. ఈస్ట్ గోదావరిలో పూత రేకులు, పచ్చళ్ళు, మామిడి తాండ్ర, కొబ్బరి లౌజులు చేసే స్త్రీలు కూడా దళితులే. అయితే వారు కూలీలుగానే పనిచేస్తున్నారు. వారి చేతులకు రంధ్రాలు పడుతున్నాయే కానీ వారి చేతుల్లో డబ్బులు పడుటలేదు. అదే అంబేద్కర్ చెప్పినట్టు వస్తు ఉత్పత్తి యజమానులుగా దళిత స్త్రీలు ఎదిగినప్పుడే వారు ప్రపంచ మార్కెట్టులో భాగస్వాములు కాగలుగుతారు. అందుకే ప్రభుత్వాలు కులాధిపత్య భావాలు వదలి పెట్టి దళిత బహుజన స్త్రీలు ప్రపంచ మార్కెట్టులో తమ వస్తువులు అమ్మగలిగిన స్థాయికి వారికి 50% రాయితీలు కల్పించి, ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయవలసివుంది. దళిత స్త్రీల పరిస్థితి ఇలావుంటే వారి పిల్లల పరిస్థితి ఇంకా దారుణంగా వుంది. వారిని బాలకార్మికులుగా హోటళ్ళలో, సినిమా హాళ్ళల్లో, బేకరీల్లో, గనుల్లో, గాజు ఫ్యాక్టరీలలో, వజ్రాల కోతల్లో వాడుతూ ఉన్నారు. దాని వల్ల వారు నిరక్షరాస్యులు అవుతున్నారు. ఇంతవరకు మనం 40% మందికి అక్షరాలు నేర్పలేకపోయాము. ఎక్కువ మంది గ్రామాలలోని స్త్రీలు నిరక్షరాస్యులు కావడం వల్ల కూడా ఉత్పత్తి సామర్థ్యంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. వయోజన విద్యలో 100% మనం సాధించకుండా పిల్లలకు ఇంగ్లీషు విద్య బోధించడం ద్వారా తల్లులకి పిల్లలకి మధ్య దూరం పెరుగుతుంది. దాని వల్ల ఆన్‌లైన్‌లో పిల్లలు కొనే వస్తువుల గురించి కూడా తల్లులకు తెలియడం లేదు. అందువల్ల వీరికి ఉపయోగపడే వస్తువులే కాక వీరికి ఉపయోగపడని వస్తువులు కూడా కొనుగోలు చేస్తున్నారు. ఇంటిలోని డబ్బులు వ్యర్థం చేస్తున్నారు. ఉదాహరణకి శక్తినిచ్చే ఆహార పదార్థాలైన బాదం పప్పు, జీడిపప్పు, ఖర్జూరం, తేనె వంటివి కాకుండా బర్గర్లు, పిజ్జాలు వంటివి తెప్పించుకుంటున్నారు. అయితే వీటిలో ఎక్కువగా కల్తీ వస్తువులు, నాసిరకం పదార్థాలతో చేసినవి రావడం వంటివి కూడా వీరు గుర్తించలేకపోతున్నారు. ఈ నాసిరకం ఆహార పదార్థాలలో కూడా ప్లాస్టిక్ కవర్లలో రావడం వలన మరింత ప్రమాదం ఏర్పడుతుంది. ఈ కల్తీ ఆహార పదార్థం వల్ల గుండె, కాలేయం, మూత్ర పిండాలు, చర్మ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పదార్థాల వల్ల ఎంతో మంది యువతీ యువకులకు జీర్ణాశయాలకు రంధ్రాలు పడి, అల్సర్లకు గురవుతున్నారు. ముఖ్యంగా హోటళ్ళు, రెస్టారెంట్లు, స్వీట్ హోమ్‌లలో కల్తీ పిండి, కాచిన నూనె వాడటం వల్ల వివిధ రకాల క్యాన్సర్లు వ్యాపిస్తాయి. నిజానికి 2016-17లో 8.3% శాతంగా ఉన్న ఇండియా జి.డి.పి. వృద్ధి రేటు 2019-20లో 3.9% శాతానికి దిగజారిపోయింది. దీనికి కారణం సంఘటిత అసంఘటిత రంగాలన్నింటినీ ప్రభుత్వం దెబ్బతీస్తూ వెళుతోంది. నిజానికి ఈ రోజు సేవారంగంలో అంతర్జాతీయ బ్రాండ్లుగా నిలిచిన అమెజాన్, ఫేస్‌బుక్, గూగుల్ వంటివి. అమెరికాలో పుట్టి దేశ దేశాలు విస్తరించాయి. ఆ ఉత్పత్తులు కొనడంలో భారతదేశం ముందుంది. కానీ ఆ ఉత్పత్తుల నాణ్యత తగ్గిపోయింది. అయితే భారతదేశం ఎందుకు ఉత్పత్తులను పెంచుకోలేక పోతుంది? ఆయా దేశాలలో కులతత్వం లేకుండా ప్రావీణ్యతను బట్టి, ప్రాధాన్యతను బట్టి అందరికీ అవకాశాలు కల్పిస్తున్నారు. కానీ మన దేశంలో కులం, మతం, వర్గం ఉత్పత్తి సామర్థ్యాన్ని వెంటాడుతున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో వ్యవసాయ పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు, సేవారంగం, చిన్న కమతాలు దెబ్బతింటూ వెళుతున్నాయి. దీనికి కారణం పాలకవర్గం, పెట్టుబడిదారీ వర్గం అవినీతి ఊబిలోకి కూరుకుపోవడమే. భారతదేశంలో దళితుల ఉత్పత్తి క్రమాన్ని దెబ్బతీయుట వలనే జి.డి.పి. పడిపోయింది. ఎందుకంటే దళితులు నిజాయితీ గల శ్రామికులు. వారు నాటువేసిన, కోత కోసిన, కలుపు తీసిన, ఇది మా పొలం అని అనుకొని చేస్తారు. నిజానికి మినుము ఏరడం, పెసర కొయ్యడం, ప్రత్తి తియ్యడం, ఎండు మిరపకాయలు కోసి కల్లంలో వెయ్యడం ఇవన్నీ నైపుణ్యంగా చేసేది దళిత స్త్రీలే. దళిత స్త్రీలకు వెన్నుపూస బలం ఎక్కువ. వారు పనిలో అలసిపోరు. నిజానికి ధర్మవరం, కంచి, ఈపురుపాలెం, వేటపాలెం, జాండ్రపేట, పందిళ్ళపల్లెలో దేవాంగులు పద్మశాలిలకే నేత పనులు పరిమితం చేశారు. ప్రాచీన కాలంలో దళితులే సొగసైన నేతగాళ్ళు. వీరిని నేత నుంచి తప్పించి కోతకు నెట్టారు. మొదట సముద్రంలో చేపలు పట్టింది దళితులు. తరువాత చేపలు పట్టే వారికి వేరే పేర్లు పెట్టారు. నిజానికి దళితులను ఉత్పత్తి రంగాల నుండి నెట్టివేసే పెద్ద ప్రయత్నం వందల సంవత్సరాలుగా జరిగింది. వ్యాపార రంగం నుండి కూడా దళితులను నెట్టి వేశారు. మరో ప్రక్క దళితుల చేతిలో ఉన్న తోళ్ళ పరిశ్రమను అగ్రకులాలు స్వాయత్తం చేసుకున్నారు. అయినప్పటికి దళిత స్త్రీలు ఈనాడు మొత్తం సామాజిక శ్రమలో ఎనభైశాతం భారాన్ని మోస్తూ జాతీయ ఆర్థిక రంగాన్ని పరిపుష్టంగా చేస్తున్నారు. వ్యవసాయ రంగంలో ప్రముఖపాత్ర వహిస్తున్న దళిత స్త్రీలు ఆనకట్టలు, భవనాలు, రోడ్ల నిర్మాణాల్లో కూడా తమ శ్రమను ధారపోస్తున్నారు. బట్టల మిల్లులు, బీడి పరిశ్రమ, సిమెంటు ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, క్వారీ పనులు.... ఇలా ఎన్నో రంగాల్లో దళిత స్త్రీలు పనిచేస్తున్నారు. ఒక వైపు ఇలా శ్రమిస్తూ కూడా మరోవైపు గృహ జీవనానికి సంబంధించిన పిల్లల పోషణ, సుదూర ప్రాంతాల నుండి కట్టెలు కొట్టి మోసుకురావడం, నీళ్ళు తేవడం వంటి పనులన్నీ దళిత స్త్రీలు చేస్తున్నారు. అందువల్లే మొత్తం భారతీయ "శ్రామిక శక్తి"లో దళిత స్త్రీలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారనేది సామాజిక ఆస్తిక వాస్తవం.దళిత స్త్రీల సాంఘిక శ్రమ ఏవిధంగా భారత దేశ నిర్మాణానికి తోడ్పడుతుందో గమనిస్తే, భారతీయ సమాజం దళిత స్త్రీలకు ఎంతగా ఋణపడి వుంటుందో మనం అర్థం చేసుకోగలం. అప్పుడే దోపిడి వర్గం ఈ స్త్రీలకు ఎంతగా కృతజ్ఞత చూపాలో కూడా మనకు అవగతమౌతుంది. ప్రధానంగా వ్యవసాయ కార్మికులైన దళిత స్త్రీలు ఇంకా ఊరి బయట పూరి గుడిసెల్లో తమ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. పోషకారహార లోపం వలనే కాక సంతానం కలిగే క్రమంలో కూడా వారు బలహీనులౌతున్నారు. అయితే ఈనాడు దళిత బహుజన ఉత్పత్తి శక్తులు అయిన స్త్రీలకు సరైన పారిశ్రామిక అవకాశాలు కల్పిస్తే తప్పకుండా దళిత స్త్రీలు పెద్ద ఎత్తున భారతదేశం యొక్క ఆర్థిక సంపద పెంచడానికి కారకులౌతారు. ఇకపోతే ఐక్యరాజ్య సమితి ప్రకటించిన 2023 ప్రపంచ జనాభా నివేదిక ప్రకారం, ఇండియా జనాభాలో 0-14 ఏళ్ళ వయస్సుగల వారు 25%, 10-19 ఏళ్ళ వయస్సు గల వారు 18 శాతం, 10-24 ఏళ్ల వయస్సు గల వారు 26 శాతంగా ఉన్నారు. 15-24 ఏళ్ళ వయస్సు గల వారు 25.4 కోట్లు. మొత్తానికి చూస్తే భారతదేశ జనాభాలో 68 శాతం మంది 15-64 ఏళ్ళ వయస్సు గల వారని, కేవలం 7 శాతం ప్రజలు మాత్రమే 65 ఏళ్ళ వయస్సు పైబడిన వాళ్ళని ఈ నివేదిక చెబుతోంది. ఇండియా జనాభాలో 50 శాతం ప్రజలు 25 సంవత్సరాల వయస్సు లోపు వారు. కనుక ఈ దేశానికి గల యువశక్తి ఓ గొప్ప సదవకాశం. ఈ యువ శక్తిని ఆర్థిక ప్రగతి పథంలో నడిపించగల్గినట్లైతే ఈ దేశం అద్భుతాలు సాధిస్తుంది. విద్య, వైద్య-ఆరోగ్య రంగాల్లో పెట్టుబడులు పెంచడం ద్వారా యువతకు నాణ్యమైన ఉద్యోగ కల్పన ముఖ్యంగా బాలికలకు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం ద్వారా భారతదేశం ఉజ్వల భవిష్యత్తును సాధించ వచ్చునని ఐక్యరాజ్య సమితి ప్రకటించిన ఇండియా 2023 జనాభా నివేదిక అభిప్రాయపడింది. ఏ దేశమైనా పురోగమించడమంటే అర్థం ఆ దేశంలో ఉన్న సామాజిక, ఆర్థిక అంతరాలు క్రమేనా నిర్దిష్ట కాల వ్యవధిలో అంతరించిపోవడం. స్త్రీ పురుష వ్యత్యాసాలు లేకుండా సకల జనులకు నిత్య జీవన ఉత్పత్తి రంగంలో సమానావకాశాలు ఏర్పడడం. ప్రజలందరికీ ఒకే తరహా విద్య, విద్యాలయ సౌకర్యాలు ఉండడం. అందరికీ వైద్యం అందుబాటులో ఉండటం. అందరికీ శుభ్రమైన గాలి, నీరు, వెలుతురు, పరిశుభ్రమైన వాతావరణం గల నివాసం లభ్యమవటం. ఉపాధి కల్పనా బాధ్యతలు సామాజిక, ప్రణాళికా బద్ధంగా ఉన్నత ప్రమాణాల, ప్రాధాన్యతల సమాహారంగా సమకూరడం. ఇకపోతే భారత దేశంలో సామాజిక ఆర్థిక పరిపుష్టి జరగాలంటే తప్పకుండా మనం అన్ని శ్రేణులను ఉత్పత్తి రంగంలోకి ఆహ్వానించాలి. నూతన పారిశ్రామిక వ్యవస్థను చైనా వలె అభివృద్ధి చేయాలి. కొన్ని విషయాలలో చైనాను, జపాన్‌ను ఆదర్శంగా తీసుకోవడంలో తప్పులేదు. ఏదైన నిజాయితీ గల శక్తి భారతదేశ స్త్రీల దగ్గర ఉంది. స్త్రీలను కుల వివక్షతతో చూడకూడదు. స్త్రీలు మాతృస్వామిక జీవన వ్యవస్థలను కలిగిన గొప్ప శక్తులు. వారికి స్వార్థం ఉండదు. పాలక వర్గాలు అవినీతి ఊబి నుండి బయటకు వచ్చి, భారత సామాజిక ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసుకోవాల్సి ఉంది. అందుకే "అంబేద్కర్ కులం పునాదుల మీద ఒక జాతిని నిర్మించలేరు, ఒక నీతిని నిర్మించలేరు" అన్నారు. సామాజిక ఆర్థిక విప్లవాలు పరస్పర సంబంధితాలు. పరస్పర ప్రేరకాలు, పరస్పర స్ఫోరకాలు, అంబేద్కర్ ఆర్థిక సమతా మార్గమే దేశానికి విముక్తి మార్గం.



డాక్టర్ కత్తి పద్మారావు.
ప్రముఖ కవి, సామాజిక ఆర్థిక వేత్త,
9849741695

# ప్రజాభిమానాన్ని చూరగొన్న మెండైన మనిషి ఉప్పాల రాంప్రసాద్...







మచిలీపట్నం జూన్ 24: ప్రజాపాలన వైసీపీ నాయకుడు, మాజీ డి.ఎమ్.సి.ఏ చైర్మన్ ఉప్పాల రాంప్రసాద్ మృతి పెడన నియోజకవర్గానికి, ముఖ్యంగా వైసిపికి తీరని లోటు. జగన్మోహన్ రెడ్డి వైసిపి ప్రారంభించిన నాటి నుంచి ఉప్పాల రాం ప్రసాద్ , ఆ పార్టీకే అంకితమై పెడన నియోజవర్గంలో పార్టీ బలపడటానికి ఎంతగానో కృషి చేశారు . అందరివాడు గా అపార అభిమానాన్ని సంపాదించిన ఉప్పాల రాంప్రసాద్ ఎన్నో కష్టాలను, అవమానాలను భరించారు. ఎప్పటికైనా పెడన నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి పెడన నియోజకవర్గానికి ఎంతగానో అభివృద్ధి చేయాలని ఆశించారు. రాంప్రసాద్ పట్టుదల, నిబద్ధత ,కష్టపడే మనస్తత్వాన్ని గ్రహించి జగన్ రాంప్రసాద్ ను ఎంతగానో అభిమానించేవారు .తెలుగుదేశం ప్రభుత్వం లో వ్యాపార వ్యక్తి అయిన ఉప్పాల రాంప్రసాద్ ను ఎన్నో విధాలుగా ఇబ్బంది పాలు చేశారు. అయినా ఆయన ఎక్కడా టిడిపికి తలవంచలేదు. నిబద్ధతతో, ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొన్న ధీశాలి. చివరకు రాంప్రసాద్ ను జైలుకు కూడా పంపారు. 3 నెలలు జైలు శిక్ష అనుభవించారు. పలు రాజకీయ కారణాల వల్ల ఉప్పాల రాంప్రసాద్ కు మంచి భవిష్యత్తు కలిగించాలి అన్న ఉద్దేశంతో జగన్మోహన రెడ్డి ఉప్పాల రాంప్రసాద్ ను కైకలూరు నియోజకవర్గం నుండి అభ్యర్థిగా పోటీ చేయించారు. అధినాయకుడి మాట శిరసా వహించి రాంప్రసాద్ కైకలూరు నుంచి పోటీ చేసి తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికలలో ఉప్పాల రాంప్రసాద్ కు పెడన నియోజకవర్గ నుండి పోటీ చేసే అవకాశం వస్తుందని అందరూ ఆశించారు. ఆ ఎన్నికలకు కూడా పెడన నుంచి పోటీ చేయడానికి ఉప్పాల రాంప్రసాద్ కు అవకాశం రాలేదు. అయినా పార్టీ కి కట్టుబడి జోగి రమేష్ కి మద్దతు పలికి ఆయన విజయం కోసం కృషి చేశారు. తెలుగుదేశం ప్రభుత్వంలో నియోజకవర్గం లో జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో వైసిపి తరఫున తన అభ్యర్థినే ఉప్పాల గెలిపించుకున్నారు. అలాగే పెడన మున్సిపాలిటీకి హోరాహోరీగా జరిగిన చైర్మన్ ఎన్నికల్లో వైసిపి మైనారిటీలో ఉండగా తన చాతుర్యంతో ఉప్పాల రాంప్రసాద్ వైసిపి అభ్యర్థి నే చైర్మన్ గా నిలబెట్టిన ధీశాలి. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్, ఉప్పాల రాంప్రసాద్ సేవలను గుర్తుంచుకొని జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికకు రాంప్రసాద్ కోడలు హారిక ను చైర్మన్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ పెడన వైసిపి కోసం అహరహం కృషి చేస్తున్న ఉప్పాల రాంప్రసాద్ కుమారుడు ఉప్పాల రమేష్ (రాము ) అంటే జగన్ కు ఒక ప్రత్యేక అభిమానం. అందుకు కారణం ఆ కుటుంబం పార్టీకి కట్టుబడి ఉండి పని చేయుటవే కారణం. రాంప్రసాద్ అనారోగ్యంతో మృతిచెందగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెడన మండలం లోని తన స్వగ్రామానికి స్వయంగా వచ్చి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చి నేను ఉన్నాను , అంటూ ఇచ్చిన భరోసా రాంప్రసాద్ కుటుంబం పట్ల జగన్ కి ఉన్న అచంచలమైన అభిమానాన్ని చాటి చెబుతుంది. ఈ నేపథ్యంలో రాబోయే ఎన్నికల్లో అయినా పెదన నియోజకవర్గం కి ఉప్పాల రాముని గాని భార్య హారికను గాని పోటీ చేయడానికి అవకాశం కల్పిస్తారు అన్న ఆశతో నియోజవర్గ ప్రజలు ఎదురుచూస్తున్నారు. నీతి, నిజాయితీ అంకితభావం, సేవాలక్ష్యం, దానగుణం ఉన్న ఉప్పాల రామ్ ప్రసాద్ మరణం, పెడన నియోజకవర్గ ప్రజలు ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. అలాంటి మహనీయుడిని,పెద్ద దిక్కును కోల్పోవడం వై.సి.పి. పార్టీ కి తీరని లోటని చెప్పొచ్చు. ఉప్పాల రామ్ ప్రసాద్ ప్రేమ, అభిమానం, ఆదరణ, ఆప్యాయత నిండిన మెండైన మనిషి. అందుకే పార్టీలకు అతీతంగా వీరి మరణ వార్త తెలిసిన వెంటనే వీరి పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి, ఉప్పాల రాంప్రసాద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. అధికారులు, అనధికారులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు వీరి కుటుంబాన్ని పరామర్శించారు. వీరి కుటుంబ సభ్యులు రాంప్రసాద్ దశ దిన కర్మ ,అన్న సమారాధన, ఈ నెల 29 న పెడన మార్కెట్ యార్డ్ లో నిర్వహిస్తారు.

## జగనన్న సురక్షపై అవగాహన కల్పించాలి



నరసాపురం, జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష విధివిధానాలపై రెవెన్యూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు జారీచేసే విషయంలో అధికారులు అలసత్వం లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన ఆదేశించారు. ప్రజలు సంతృప్తి చెందేవిధంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు అందించాలని ప్రజలకు ఉపయోగపడే11 సర్వీసు లకు ఏవిధమైన చార్జీలు లేకుండా సర్టిఫికెట్లు జారీ చేయడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. నరసాపురం, మొగల్తూరు మండలాల స్మశానవాటికలకు సంబంధించి స్థల సేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని కొత్తగా ఇళ్ళ స్థలాలను దరఖాస్తు చేసుకున్న వారికి 90 రోజుల వ్యవధిలోగా ఇళ్ళ పట్టాలను జారీ చేయాలని ఆయన రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు జి అనితాకుమారి, సయ్యద్ మౌలానా ఫాజిల్, డిప్యూటీ తహసిల్దార్ దేవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి



భీమవరం, జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) : విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని డాక్టర్ సిఎస్ఎన్ కాలేజీలో ఫార్మసీ మూడో ఏడాది చదువుతున్న విద్యార్థులు టి శ్యాముల్, ఎన్ రాములు ఈనెల 22వ తేదీన గుంటూరులో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నిర్వహించిన క్విజ్ పోటీలలో తృతీయ బహుమతిని, 50 వేల నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఈ విద్యార్థులను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు నాలెడ్జ్ పెంచుకునేందుకు ఇటువంటి క్విజ్ పోటీలలో పాల్గొనాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం స్కిల్ డెవలప్మెంట్ కూడా ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి విద్యార్థి ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించాలని ఇంటర్వ్యూలలో ప్రతిభను కనబర్చడానికి విద్యార్థులకు ఇంగ్లీష్ చాలా అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ చీడే సత్యనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ పెమ్మాడి రఘువీర వర్మ, వైస్ ప్రిన్సిపల్ కే. దుర్గాప్రసాద్, గెడ్డం భాస్కరరావులు పాల్గొన్నారు.

## పట్టణంలో మౌలిక సుభాషితులు కల్పించండి

**సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో మౌలిక వసతులు కల్పించండి సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం నరసరావుపేట పట్టణంలో మౌలిక కల్పించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కమిషనర్ కి మెమోరాన్ని ఇవ్వడం జరిగింది ప్రధానంగా వర్షాకాలం కారణంగా ఎక్కడ డ్రైనేజీ అక్కడే ఎక్కడ మురికి అక్కడే నిలిచిపోయిందని మరియు కాలువలు అధ్వానం ఉన్నాయని అంతేకాకుండా వర్షం పడితే అక్కడ నీరు అక్కడే రోడ్లు పైన నిల్వ ఉంటుందని వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ చాలా అస్తవ్యస్త వ్యవస్థగా ఉందని పట్నంలో ఎక్కడ చెత్తాచెదారం అక్కడే విలయతను చేస్తుందని ఆయన అన్నారు కరెంటు రోడ్లు వార్డులలో మౌలిక వసతులు కల్పించాలని మరియు కలవట్లు నిర్మాణం చేయాలి స్టేడియం దగ్గర బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలి పట్నంలో ఉన్న ప్రధాన రహదారులు మొత్తాన్ని కూడా విస్తరింప చేయాలి సిపిఐ డిమాండ్ చేస్తూ ఈరోజు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కమిషనర్ గారికి మెమోరాన్ని ఇవ్వడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి వైదన వెంకట అధ్యక్షత వహించగా సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య ఎస్కే చిన్న జాను సైదా నాగేశ్వరావు రసూలు కిరణం రజాక్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం సహించేది లేదు: ఎమ్మెల్యే గ్రంధి



భీమవరం, జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి) :నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు కచ్చితంగా కష్టపడి పని చేయాల్సిందేనని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆదేశించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం భీమవరం నియోజకవర్గంలో జరుగుతున్న ఆర్ అండ్ బి శాఖ పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ అధికారుల పనితీరు సక్రమంగా లేదని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రజల ఆకాంక్ష మేరకు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని దీనిలో భాగంగా ఆర్ అండ్ బి శాఖ నుండి కూడా పెద్ద ఎత్తున నిధులు తీసుకురావడం జరిగిందని ఆనిధులతో రోడ్ల పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. కొన్నిచోట్ల మరమ్మతులు చేయడంతో పాటు మరికొన్నిచోట్ల కొత్త రోడ్లు వేయడం కూడా జరిగిందని, జరుగుతుందని అన్నారు. అయితే అధికారులు పనులను వేగవంతం చేయడంలో ఎక్కడైనా నిర్లక్ష్యంవహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నియోజకవర్గంలో ఒక ప్రక్క ఆర్ అండ్ బి శాఖ, మరోపక్క పంచాయతీరాజ్ శాఖ నిధులతో రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు రోడ్లను పట్టించుకోలేదని తమ ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని అభివృద్ధి అంటే వైసీపీ ప్రభుత్వమేనని ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని దీనిలో భాగంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో, పట్టణంలో సిసి రోడ్లను నిర్మించామని, ప్రస్తుతం మరిన్ని రోడ్లను నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. అభివృద్ధి పనులు పట్ల అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి అటు ప్రజల్లోనూ, ఇటు ప్రభుత్వంలోనూ మంచిపేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరరావు, డిఈ రమణ, జేఈ మూర్తి పాల్గొన్నారు.

## రైతు భరోసా సేవలపై అవగాహన కార్యక్రమం



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 24: ఖాజీపాలెం గ్రామపంచాయతీ పరిధిలో పంట సాగుదారుల హక్కు పత్రం CCRC మరియు రైతు భరోసా సేవలపై అవగాహన కార్యక్రమం వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుంతం అనూష ప్రసన్నరాజు, మండల తహసిల్దార్ కవిత మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు అశ్విని రెడ్డి సొసైటీ చైర్మన్ దేవేందర్ రాజు వ్యవసాయ శాఖ అధికారి గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు రైతులు మరియు కౌలుదారులు పాల్గొనడం జరిగింది అలాగే రైతుల సందేహాలను అడిగి తెలుసుకుని నివృత్తి చేయడం జరిగినది.

## మైనారిటీలకు అండ దండా, టిడిపి నే... మాజీ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం జూన్ 24: ప్రజాపాలన మైనారిటీలకు అండ, దండా గా నిలిచేది తెలుగుదేశం పార్టీయేనని, మాజీ మంత్రి టీడీపీ టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు : కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్, మాజీ మండలి చైర్మన్ అహ్మద్ షరీఫ్ కలసి మైనార్టీ సమావేశంలో ముఖ్య అతిథి గా కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. కృష్ణాజిల్లా మైనారిటీ సదస్సు మచిలీపట్నంలో జులై మూడో తారీఖున నిర్వహించడం జరుగుతుందన్నారు . ఈ సమావేశానికి పెద్ద ఎత్తున జిల్లాలోని మైనార్టీలు తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.రాష్ట్రంలో మైనార్టీలకు అండగా నాడు నేడు తెలుగుదేశం పార్టీ యే ఉందని , వైసీపీ ప్రభుత్వం అసత్యమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత మైనారిటీలను పూర్తిగా విస్మరించిందన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా వైసీపీ ప్రభుత్వం మైనార్టీలను అన్ని విధాలుగా అణిచివేతకు గురిచేసిందన్నారు. మైనారిటీలను, మైనారిటీ ఆస్తులను అడ్డుగోలుగా దోచుకుందన్నారు. ప్రభుత్వం రాక్షసత్వాన్ని భరించలేక కెమెరాల సాక్షిగా రాష్ట్ర ప్రజల అందరు చూసేలా కుటుంబాలతో సహా మైనార్టీ సోదరులు ఆత్మహత్యలు చేసుకున్నారని, అయ్యినప్పటికీ ఈ ప్రభు త్వానికి ఇసుమంతైనా జాలి, దయ లేవని ఇంకా వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. మైనారిటీలకు అండగా నిలిచినా పాపన పోలేని ప్రభుత్వంగా జగన్ ప్రభుత్వం నిలిచిందన్నారు అభివృద్ధిలోనైనా సంక్షేమంలోనైనా తెలుగుదేశంపార్టీకి సాటి లేదని రవీంద్ర అన్నారు.తెలుగుదేశం హయాంలో ఒక్క మైనారిటీ మీద కూడా దాడి జరగకుండా శాంతి భద్రతలను కాపాడిందన్నారు. అందుకే ఈ ప్రభుత్వాన్ని మైనారిటీలంతా ఏకమై వచ్చే ఎన్నికలల్లో రాష్ట్రం నుండి తరిమికొట్టాలని కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు .మాజీ మండలి చైర్మన్ అహమ్మద్ షరీఫ్ మాట్లాడుతూ..గత నాలుగు సంవత్సరాలుగా మైనారిటీలు పడుతున్న ఇబ్బందులు, సమస్యలు పై మైనార్టీలకు అవగాహన కల్పించారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మైనారిటీలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాలన్నారు. భవిష్యత్తులో మైనార్టీలకు అండగా ఉండే తెలుగుదేశం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే దిశగా మైనార్టీలను సన్నద్ధం చేసేందుకు సమాయత్తం అవుతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 50 శాతం సబ్సిడీతో 45 లక్షల మందికి మైనారిటీలకు 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం కార్పొరేషన్ ద్వారా అందించిందన్నారు .ఈ కార్యాక్రమంలో జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖాజ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఫిరోజ్, అజీమ్, ఫయుం, మీర్జా అబ్బాస్,మొహమ్మద్ రెహమద్ అలీ, బాజాని, ఆరిఫ్, సలీం మరియు పార్లమెంట్ మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఉంటూ.. వారి కష్టాలు వింటూ "మార్నింగ్ టీ విత్ నల్లపాటి" 4వ రోజు పర్యటన



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి. )తెలుగుదేశంపార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "భవిష్యత్తుకు గ్యారెంటీ" మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) నరసరావుపేటలో చేపట్టిన "మార్నింగ్ టీ విత్ నల్లపాటి" 4 వ రోజు కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుండి విశేష స్పందన లభించింది. శుక్రవారం ఉదయం పట్టణంలోని అరండల పేటలోని ఏంజెల్ టాకీస్ రోడ్లు లో నల్లపాటి రాము పర్యటించారు. స్థానికులతో కలిసి టీ దుకాణం వద్ద టీ తాగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీలోని పథకాలను వారికి తెలియజేసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా నల్లపాటి రాము మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం దోపిడీ చేస్తుందని అన్నారు పెరిగాయని పెట్రోల్ డీజిల్ విపరీతంగా పెరిగిందని అన్నారు గ్యాస్ గ్యాస్ బండ 1 250 రూపాయలు పెంచు అమ్ముతున్నారని అన్నారు. 2024 రానున్న ఎనకలలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టో . ఇచ్చారని అన్నారు ప్రతి ఇంటికి మహిళలకు 1500 రూపాయలు ప్రతి నెల అందిస్తారని తెలిపారు స్కూల్లో చదువుతున్న ప్రతి పిల్లవానికి 15 వేల రూపాయలు చొప్పున అందిస్తామని తెలిపారు ప్రతి రైతుకు సంవత్సరానికి చొప్పున రైతులకు అందించి వారిని ఆదుకుంటామని తెలిపారు ప్రాణమైన ఎన్నికలలో చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాలని అందరూ చంద్రబాబునాయుడు కి మద్దతు పలకాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, మాజీ కౌన్సిలర్ గడ్డం కరీముల్లా, పొన్నగంటి కృష్ణ, తాళ్లూరి రాజేంద్ర, అరబోలు శివ, అరబోలు దుర్గారావు, పెనుబాకుల వెంకట్రావు, మాజీ వార్డ్ ప్రెసిడెంట్ షేక్ మీరావలి, షేక్ మస్తాను, పట్టణ ఐటీడీపీ సెక్రటరీ పటాన్ నజీర్, ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరికల రాయప్ప, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతిభ కలవారికి బంగారు భవిష్యత్తు

**ఒక్కసారి ఎంటర్ అయితే చాలు... ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు ఫ్రీ**

**లతశ్రీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నవోదయ, సైనిక్ నుంచి 30మంది విద్యార్థుల ఎంపిక.**

**ప్రజాపాలన తో కరస్పాండెంట్ కె లతశ్రీ నాగరాజు.**



మంచిర్యాల బ్యూరో ( మందమర్రి ) జులై 24, ప్రజాపాలన: విద్యార్థుల ను పోటీ పరీక్షలకు సిద్ధం చేయడమే లక్ష్యం గా లతశ్రీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నవోదయ, సైనిక్ కోచింగ్ సెంటర్ విద్యార్థుల కు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఆ ఇనిస్టిట్యూట్ కరస్పాండెంట్కె లతశ్రీ నాగరాజు తెలిపారు. ఈ సంవత్సరం ( 2023 ) లో తమ కోచింగ్ సెంటర్ నుంచి 30మంది విద్యార్థుల ఎంపికయ్యారని వివరించారు. శనివారం మంచిర్యాల జిల్లా మందమర్రి లో ప్రజాపాలన తో మాట్లాడారు. ప్రతిభ కలవారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని, ఒక్కసారి పరిక్ష లో ఉత్తీర్ణత సాధించి నవోదయ, సైనిక్ పాఠశాలల లో ఎంటర్ అయితే చాలు , ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతో పాటు అన్నిరకాల వసతులు ఉచితంగా ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు.

**ప్రతిభగల పేద విద్యార్థులకు సరస్వతి నిలయాలు .**

గ్రామీణ భారతంలోని పేద విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలను అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటుచేసిందని లతశ్రీ నాగరాజు తెలిపారు. ప్రతిభగల పేద విద్యార్థులకు ఈ సరస్వతి నిలయాలు వరంగా మారాయని , ఎంపికైన విద్యార్థులకు కార్పొరేట్ కు దీటుగా విద్యను అందిస్తున్నాయని తెలిపారు. ఐతె గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేక , తల్లిదండ్రులు విద్యార్థుల కు సరైన శిక్షణ ఇవ్వకుండా ప్రవేశ పరీక్ష రాయించడం తో ఫలితాలు రావడం లేదని అన్నారు. తమ ఇనిస్టిట్యూట్ ద్వారా పేద విద్యార్థులకు అతితక్కువ ఫీజుతో శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం లో నవోదయ కు 11 మంది 6వ తరగతి లో ఇద్దరు 9వ తరగతి కి ఎంపిక అయ్యారని, అల్ ఇండియా సైనిక్ పాఠశాలకు 7 మంది 6వ తరగతి లో , ఒకరు 9వ తరగతి కి ఎంపిక అయ్యారని తెలిపారు. అదేవిధంగా ఏకలవ్య మోడల్ స్కూల్ (రుక్మపూర్ ) కు 9మంది ఎంపిక అయ్యారని ఆమె తెలిపారు. తమ సెంటర్ నుంచి దాదాపు 30మంది విద్యార్థులు ఎంపిక కావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభం అయ్యాయని ఈ అవకాశాన్ని పేద , నిరుపేద కుటుంబానికి చెందిన వారు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన నాయక్ సేవా సంఘ్ చైర్మన్ భూక్యా మంగమ్మ



బోనకల్, జూన్ 24 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక మండల కేంద్రంలోని ఇటీవల మరణించిన పలు కుటుంబాలను నాయక్ సేవా సంఘ్ ఫౌండేషన్ చైర్మన్ లిభూక్యా మంగమ్మ శనివారం ఇటీవల మరణించిన నూనవత్ దుదియా, గుగులోత్ గమిలి, గుగులోత్ రాములు, బాదవత్ వెంక ల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అన్నివేళలా మేమున్నామంటూ మనో ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీపీ నాయక్, బాదావత్ సూర్య నాయక్,సుమన్, ధనుష్,దుర్గ ప్రసాద్, బాదవత్ తరుణ్, నూనవత్ గోపి,భూక్యా గోపి, బానోత్ గోపి, ధరావత్ భీమ్లా తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల్ తులెక్ కలాన్ గ్రామానికి చెందిన చెనమోని నర్సింహా అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించు కొనుటకు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి చొరవతో ఈ రోజు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేతుల మీదుగా సీఎంఆర్ చెక్కును అందజేశారు,ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, సర్పంచ్ చిలుకల యాదగిరి, రైతు సమన్వయ కమిటీ చైర్మన్ చెనమోని లక్ష్మయ్య, జక్కుల వెంకటేష్ , చెనమోని నర్సింహా , ఈసరి మహేందర్ , చెనమోని మహేష్ పాల్గొన్నారు.

## ఓల్డ్ రామంతాపూర్ ఆర్టీసీ కాలనీకి బస్సు సౌకర్యం కల్పించాలని కార్పొరేటర్ వినతి




మేడిపల్లి, జూన్24 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్ ఆర్టీసీ కాలనీ, ఓల్డ్ రామంతపూర్, బాలకృష్ణ నగర్ కాలనీలలో ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ఉప్పల్ బస్ డిపో మేనేజర్ మురళీధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మేనేజర్ సిబ్బందితో సర్వే నిర్వహించి బస్సులను నడుపుతామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు బండారు వెంకటరావు, ఉప్పల్ అసెంబ్లీ అధికార ప్రతినిధి ఇల్లిటం నరసింహారెడ్డి, పర్రి శ్రీనివాస్ ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ బండ అజయ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి ని రాజీనామా చేయాలని ముది రాజుల సంఘం డిమాండ్





ఇబ్రహీంపట్నం జూన్ తేదీ 24 ప్రజాపాలన ప్రతినిధి: ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రమణ మోని లింగం ముదిరాజ్ అధ్యక్షతన ఆధ్వర్యంలో బండ అజయ్ జర్నలిస్ట్ ముదిరాజ్ అయినందున ఆయన పైన జరిగిన సంఘటనకు నిరసనగా ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది ఈ కార్యక్రమం అన్ని పార్టీలకు అతీతంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుచిత పదజాలంతో దూషించిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని బేషరతుగా బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ పదవికి నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని లేదా ముఖ్యమంత్రి కేసీఆర్ కౌశిక్ రెడ్డిని వెంటనే బర్తడే చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు ముదిరాజ్ సంఘం ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సోప్పరి శంకరయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోల్ల కర్ణాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవ్ సాంబయ్య, ముదిరాజ్ సంఘం జలమోని రవీందర్, చింతకింది చక్రపాణి, గంగన మోని సత్యనారాయణ, మంచాల మండల అధ్యక్షుడు యారా మహేందర్, కోశాధికారి పూజారి కుమార్, కావలి సురేష్, కాకి తిరుమలరావు, డి గణేశ్, పర్మేష్, జి కృష్ణ, బి మహేష్, ముదిరాజులు పాల్గొన్నారు.

## మేడే దినోత్సవం సందర్భంగాసీఎం కేసీఆర్ మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనం వెంటనే చెల్లించాలి

**సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**



చేవెళ్ల జూన్ 24, (ప్రజాపాలన):చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించి, కనీసవేతలను చెలించాలని మున్సిపల్ కమిషనర్ కు సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి పారిశుధ్య కార్మికులందరికీ వెయ్యి రూపాయలు పెంచుతున్నమణి జీవో విడుదల చేసారు. అయినప్పటికీ శంకర్పల్లి మున్సిపల్ అధికారులు పెంచిన జీతాన్ని ఇవ్వకపోవడంలో జాప్యం వహిస్తున్నారని అన్నారు. జూన్ నెలలో పెంచిన జీతాన్ని కలిపి ఇవ్వాలని లేకుంటే ఆందోళన పోరాటాలు హెచ్చరించారు.తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ శంకర్పల్లి అధ్యక్షులు బిసోల్ల రమేష్, కోశాధికారి రాములు, ఉపాధ్యక్షులు డప్పు కృష్ణ, రాజేందర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

## "బనార్ గొంది లో" ఆదర్శ అంగన్వాడీ కేంద్రం ప్రారంభం

**జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావు**



ఆసిఫాబాద్ జిల్లా జూన్ 24 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆసిఫాబాద్ మండలంలోని బనార్ గొంది గ్రామంలో ఐసిడిఎస్ ప్రాజెక్టులో భాగంగా ఆదర్శ అంగన్వాడీ కేంద్రాన్ని జెడ్పిటిసి, అరిగేల నాగేశ్వర్ రావు, ఎంపీపీ అరిగేల మల్లికార్జున్ యాదవ్ తో కలిసి శనివారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ప్రైమరీ స్కూల్ ను సందర్శించి పాఠశాల ఉపాధ్యాయురాలిచే పిల్లలకు అందిస్తున్న విద్యా మరియు మధ్యాహ్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సింగిల్ విండో చైర్మన్ అలీబిన్ అహ్మద్, జిల్లా ఉమెన్ అండ్ చిల్డ్రన్ వెల్ఫేర్ ఆఫీసర్ సావిత్రి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుజాత, ఎంపీటీసీ సావిత్రి, మల్లేష్, సెక్రటరీ లావణ్య, సర్పంచ్ గిరిజ, ఉప సర్పంచ్ బాలాజీ, బూరుగుడా మాజీ సర్పంచ్ సత్యనారాయణ, బొమ్మెన రామా గౌడ్, అంగన్వాడి టీచర్, గ్రామ పటేల్, విద్యార్థులు, పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



ఎర్రుపాలెం జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో చిన్న తిరుపతి గా పిలవబడుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం శనివారం నాడు గోవింద నామ స్వామి తో అధిక సంఖ్యలో శనివారం నాడు భక్తులు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించి అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు అందించారు ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ తెలంగాణ లో ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న జమలాపురం గ్రామంలో తెలంగాణ చిన్న తిరుపతి భావిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి భక్తుడు అనుకున్న కోరికలు ఇస్తున్న వెంకటేశ్వర స్వామి దేవాలయం మన ప్రాంతంలో స్వామివారి ఉండటం మన అదృష్టంగా భావిస్తూ ప్రతి ఒక్కరు ఈ దేవాలయమును స్వామిని దర్శించుకుని ఆ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రుడైన కాగలరు ఈ కార్యక్రమంలో భక్తులు దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు

## మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం



మధిర జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ 181వ బూత్ లో ఇంటింటికి నరేంద్రమోడీ తొమ్మిదెండ్ల పాలన విజయాలు, అభివృద్ధి, సంక్షేమం వంటి పథకాలు కరపత్రాలద్వారా ప్రజలకు వివరించి వారికీ అందించటం జరిగినదిలి లినాయకులు మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి ప్రతి పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేకూరేల అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువయ్యాయని అన్నారులి లివిధివ్యాపారులకు రుణాలు, జన్ ధన్ ఖాతాలు , స్వచ్ఛభరత్ ద్వారా ప్రతి ఇంటికి మురుగుదొడ్లు ఏర్పాటు, ముద్ర రుణాలు, ఉచితంగా ఉజ్వల గ్యాస్,కిసాన్ సమ్మాన్ నిధులు,ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి దేశంలో ప్రతి కుటుంబాన్ని సంక్షేమ పథకాల్లోలి లిభాగస్వామ్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి ప్రధాని నరేంద్ర మోడీ కి మద్దతుగా ఉండాలని ప్రజలను కోరటం జరుగుతుందిలి లిఈ రాష్టంలో బిజెపి అధికారం తోనే అభివృద్ధి చెందుతది అని అన్నారు.లిఈ కార్యక్రమం లోబిజెపి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, పట్టణ అధ్యక్షులు కే రాము, బూత్ అధ్యక్షులు రాహుల్, కే లలిత, అఖిల్, భాను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మధిర మండల ఏ.బి.సి కమిటీలు



మధిర రూరల్ జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలి పరిధిలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంసెట్టి కిషోర్లి అధ్యక్షతన ఏ.బీ.సీ కమిటీల సమావేశం నిర్వహించడం జరిగింది.. మధిర మండలంలో ప్రతి గ్రామంలో ఏ.బి.సి కమిటీ వారు సమావేశాలు నిర్వహించి భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సమావేశాలు నిర్వహించి నివేదికలు తయారు చేశారు.. అట్టి నివేదికలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోరకి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సురంశెట్టి కిషోర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఖమ్మంలో జరగనున్న భారీ బహిరంగ సభకు వేల సంఖ్యలో ప్రజల హాజరు కావాలని కోరారు ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిచావా వేణులి ఏ.బీ.సీ కమిటీ సభ్యులు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్లి సర్పంచ్ లిపులి బండ్ల చిట్టిబాబులి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## చిలుకానగర్లో ఘనంగా బొడ్రాయి ఉత్సవాలు



మేడిపల్లి, జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ సర్కిల్లోని చిలుకానగర్లో బొడ్రాయి 3వ వార్షికోత్సవాలను బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలి రోజు ఉత్సవాల్లో బొడ్రాయి అభిషేకం, అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బొడ్రాయి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ మేకల శివారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు డాక్టర్ రామచంద్రారెడ్డి, బొడ్రాయి కమిటీ సభ్యులు జల్లి మోహన్, ముక్కల రామకృష్ణ, దాసరి కృష్ణ, బూర్గుల రమేష్ గౌడ్, దేవసాని బాలచందర్, గోనె అంజయ్య, గుడి మధుసూదన్ రెడ్డి, ఈరెల్లి రవీందర్ రెడ్డి, మొట్టె రమేష్, మొట్టె పున్నం రాజ్, కొంపల్లి రవీందర్, గోనె శ్రీకాంత్, పాలవంచ విటల్, పల్లె నర్సింగరావు, కొంపల్లి రాజ్ కుమార్, ఆర్ బలరాం, నాయకులు అరటికాయలు భాస్కర్, లేతాకుల రఘుపతి రెడ్డి, డాక్టర్ అశోక్, పిట్టల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజులకు కౌశిక్ రెడ్డి బేసిరతుగా క్షమాపణ చెప్పాలి

## సైదాపూర్‌లో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



సైదాపూర్ /ప్రజా పాలన : పాడి కౌశిక్ రెడ్డి ముదిరాజ్ జాతి పట్ల అనుచి త వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా నేడు శనివారం రోజున సైదాపూర్ మండల కేంద్రంలో సైదాపూర్ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది, ఈ సందర్భంగా కరీంనగర్ మహాసభ సీనియర్ జిల్లా ఉపాధ్యక్షులు పెసరు కుమారస్వామి ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పారిక్ష కౌశిక్ రెడ్డి ముదిరాజ్ జాతికి వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, తెలంగాణ ఉద్యమంలో మొదటి అమరుడు అయినటువంటి ముదిరాజ్ జాతికి ముద్దుబిడ్డ పోలీస్ కృష్ణయ్య ముదిరాజు గారి అమరత్వంతో పాటు ఎంతోమంది ముదిరాజ్ లు తమ ఆత్మ బలిదానాలు చేసుకోవడం జరిగిందని అలాంటి జాతిని కించపరిచే విధంగా మాట్లాడడం సమంజసం కాదని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని కోరారు, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ముదిరాజ్ జాతికి ఎన్నో సంక్షేమ పథకాలు పెడుతూ జాతిని అక్కున చేర్చుకుంటే ముదిరాజుల ఓట్లు నాకు వద్దంటూ నువ్వు ముదిరాజుల జాతిపై అన్చిత వ్యాఖ్యలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బారాస పార్టీకి మచ్చ తెచ్చే విధంగా మాట్లాడుతున్నా వు కాబట్టి ఎమ్మెల్సీ పదవికి, బారాస సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాం, జిల్లా ఉపాధ్యక్షులు రాయిచేట్టి చంద్రయ్య మాట్లాడుతూ ముదిరాజ్ జాతిపై అంచుతాలు వ్యాఖ్యలు చేసిందందుకు నిరసనగా పాడి కౌశిక్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేనియెడల రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు, బహిరంగ క్షమాపణ చెప్పని ఎడల నిన్ను బయట తిరగనివ్వమని నీ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. మహాసభ మండల అధ్యక్షులు పోలు ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు కౌశిక్ రెడ్డిని హుజురాబాద్ ప్రజలకు సేవ చేయమని ఓటర్లకు దగ్గరగా ఉండాలని చెప్పి ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టి అక్కున చేర్చుకుంటే మీరు ఇష్టానుసారంగా ముదిరాజ్ జాతిని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కేసీఆర్ గారికి మచ్చ తెచ్చే ప్రయత్నం చేస్తున్నావు అన్నారు రాబోయే ఎన్నికల్లో మేము హుజరాబాద్ నుండి ముదిరాజులకు టిఆర్ఎస్ పార్టీ నుంచి టికెట్ అడుగుతామన్నారు ఈ కార్యక్రమంలో మహాసభ సీనియర్ నాయకులు ఎలవేని శ్రీకాంత్ ముదిరాజ్,జిల్లా కార్యదర్శి నెల్లి సంపత్ ముదిరాజ్, సైదాపూర్ మండల యువత అధ్యక్షులు నిర్ల సతీష్ ముదిరాజ్, మహాసభ మండల ప్రధాన కార్యదర్శి గూళ్ల అశోక్ ముదిరాజ్, మహాసభ మండల ఉపాధ్యక్షులు ఎలివేణి రవీందర్ ముదిరాజ్, నాయకులు, నిర్ల వెంకట్ రాజమ్ ముదిరాజ్, రేగుల అశోక్ ముదిరాజ్, పెసరు అశోక్ ముదిరాజ్,నెల్లి శ్రీనివాస్ ముదిరాజ్, మత్స్యపారి శ్రామిక సహకార సంఘాల అధ్యక్షులు నెల్లి రాములు ముదిరాజ్, లంక సిరి రాజు ముదిరాజ్, తడవని కనకయ్య ముదిరాజ్, పెసరు సంపత్ ముదిరాజ్, యువత మండల ఉపాధ్యక్షులు గోనెల రాజ్ కుమార్ ముదిరాజ్, యువత నాయకులు మామిడి సురేష్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు

## ఈద్గా రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



ఇబ్రహింపట్నం జూన్ తేది 24 ప్రజాపాలన ప్రతినిధి: ఆరుట్ల గ్రామంలోని ఈద్గా వద్ద గ్రామ పంచాయతీ నిధుల నుండి 5 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పచ్ పాండాల జంగయ్య గౌడ్, పంచాయితి కార్యదర్శి వెంకటేశం గారు, పిఎసిఎస్ డైరెక్టర్ కొంగర జనార్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు ఎస్ డి . సద్దాం హుస్సేన్, ఎన్నిదుల స్వప్న సురేష్, కో ఆప్షన్ సభ్యులు నాయినంపల్లి యాదయ్య గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. సలాం, ఎండి. యూసుఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. జాని పాషా, మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీకాంత్, గ్రామ పెద్దలు గుడ్డిమల్ల చంద్రయ్య, ఎండీ. జిలానీ పాషా, ఎండి. గాలిబ్, ఎండి. ఇమ్రాన్ ఖాన్, సుంకరి ప్రవీణ్, పోలమోని అనీల్ రాజు, ఎండి.శాకేర్, ఎండి. రహఫ్, పున్నం రాము, శ్రీనివాస్, ఎండీ.ఆశు , నర్సింహా,లి తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత విద్యార్థి బ్లాక్ 73వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

సైదాపూర్ /ప్రజా పాలన : అఖిల భారత విద్యార్థి బ్లాక్ 73 వ వార్షికోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ సైదాపూర్ మండల కేంద్రము లోని



సోమారం మోడల్ స్కూల్ ఆవరణలో సైదాపూర్ మండల అఖిల భారత విద్యార్థి బ్లాక్ నాయకులు బోళ్ల నవనీత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి మొలుగూరి హరికృష్ణ హజురై మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి బ్లాక్ 1951 జూన్ 25 న బెంగాల్ రాష్ట్రంలో ఏర్పడి నేతాజీ ఆలోచన విధానం తో సోషలిజం శాంతి, అభ్యుదయం అనే నినాదాలతో గత 72 సంవత్సరాలుగా భారత దేశంలో విద్యార్థుల్లో జాతీయ భావాలను పెంపొందిస్తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ కలలు కన్న భారతదేశ నిర్మాణం కై ఉద్యమిస్తు విద్యారంగ సమస్యలపై పోరాటాలు కొనసాగిస్తుంది అని మొలుగూరి హరికృష్ణ అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అఖిల భారత విద్యార్థి బ్లాక్ శ్రేణులు జూన్ 25 న 73 వ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకం అజయ్ శ్రీమాన్ సుమన్ మనీష్ అరవింద్ సాయి అఖిల్ శ్రీకాంత్ శ్రీనివాస్ అరవింద్ పాల్గొన్నారు.

## దెందుకూరు హెచ్ఎం పై విచారణ నిర్వహిస్తున్న డి ఈ ఓ తాసిల్దార్



మధిర రూరల్ జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలోదెందుకూరు ఉన్నత పాఠశాల లో దళిత విద్యార్థుల పట్ల వివక్షత చూపుతున్న హెచ్ఎం నారాయణ దాసు పై విచారణ చేపట్టిన డీఈవో సోమశేఖర శర్మ.ఇదే క్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ జి కృష్ణ దళితులపై వివక్షత చూపిన అంశంపై తల్లిదండ్రులు విద్యార్థులతో సమావేశమయ్యారు.ఇదిలా ఉండగా సంఘటన వెలుగు చూసిన క్రమంలో శుక్రవారం తక్షణ విచారణ అధికారిగా విచారణ చేపట్టిన ఎంఈఓ వై. ప్రభాకర్ ఇచ్చిన నివేదిక ఆధారంగా దెందుకూరు ఉన్నత పాఠశాల హెచ్ఎంఎఫ్ ఎ సి గా లిసాదు సమాధానంలి అనే ఉపాధ్యాయుని కి బాధ్యతలు అప్పగించారు ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కోటా కృష్ణ సర్పంచ్ విజయశాంతి తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ చిన్న చెరువును సందర్శించిన కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జూన్ 24 (ప్రజాపాలన ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గం రామంతాపూర్ డివిజన్లో ఉన్న చిన్న చెరువును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సందర్శించారు. చిన్న చెరువు అన్యాక్రాంతానికి గురి అవుతుందని, చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ పనులు సగంలో కాంట్రాక్టులు నిలిపివేయడంతో వాకింగ్ ట్రాక్ పై వాకింగ్ చేసే ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రజలు రాగిడి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. చిన్న చెరువును సందర్శించిన రాగిడి లక్ష్మారెడ్డి అక్కడ వాకింగ్ చేసే ప్రజలను వారి సమస్యలను తెలుసుకొని, ఈ చిన్న చెరువు సుందరీకరణ పనులను గాలికి వదిలేసిన ప్రజాప్రతినిధులను నిలదీయాలని వారు తెలియజేశారు. ముఖ్యంగా ఈ చిన్న చెరువు సుందరీకరణ పనులకు నోచుకోకుండా అలాగే చుట్టూ ఫెన్సింగ్ వేయాల్సిన కానీ వేయకుండా వదిలేసిన అధికారులు, పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్, తద్వారా నిత్యం సాయంత్రం అయిందంటే ఇక్కడ మందుబాబులకు మరీ ముఖ్యంగా గంజాయి రాయులకు అడ్డగా మారిందని అలాగే ఆత్మహత్యలకు నిలియంగా మారిందని రాగిడి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే చిన్న చెరువు పనులను సుందరీకరించాలని, చెరువు చుట్టూ ఎల్ టి ఎఫ్ హద్దులు వేసి చెరువులు కాపాడాలని లేనియెడల పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వ అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు వినోద్ ముదిరాజ్, తెలంగాణ బీసీ సంఘం జనరల్ సెక్రెటరీ అంగాలసందీప్ కుమార్, ఇందిరానగర్ క్లబ్ అధ్యక్షులు ఆపిల్ శ్రీనివాస్, ఇందిరానగర్ క్లబ్ జనరల్ సెక్రెటరీ ఆదినారాయణ గౌడ్, గంగమ్మ ఆలయ అధ్యక్షులు పూస సత్తయ్య, వెంకటేష్ గంగపుత్ర, పాండురంగ వెంకటేశ్వర స్వామి టెంపుల్ కార్యనిర్వాహక సభ్యులు బంకట్, పాటిల్ విజయ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ గణేష్ నాయక్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, భాను గౌడ్, ఎమ్స్ చైర్మన్ షబ్బీర్ అలీ, ఉప్పల్ అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, శ్యాం కుమార్, సాల్మన్ బాబు, మురళీకృష్ణ ముదిరాజ్, రాఘవ, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మన్ గజ్జల రాజు, వంశీ, నరసింహ యాదవ్,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.సి.సి తో విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్-దూడల వెంకటేష్



యాదాద్రి భువనగిరి జిల్లా 24 జూన్ ప్రజాపాలన:ఎన్.సి.సి తో విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్ అవకాశాలు ఉంటాయి. విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆలేరు ఎన్.సి.సి. దూడల వెంకటేష్ అన్నారు. ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2 సంవత్సరాల ఎన్.సి.సి. కోర్సును విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి 'ఎ' సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.సి.సి అధికారి దూడల వెంకటేష్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఈ రెండు సంవత్సరాల కాలంలో డ్రిల్, ఆయుధాల వినియోగం, మ్యాప్ లోడింగ్ తదితర అంశాల తో పాటు శారీరక, మానసిక వికాసం, దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలు అంశాలపై అవగాహన పెంపొందించామన్నారు. ఆయుధం (వెపన్ ) ట్రైనింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్, ఫైరింగ్, మ్యాప్ రీడింగ్ తదితర విభాగాలలో శిక్షణ పొంది ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఎన్.సి.సి సర్టిఫికెట్లు భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. భావి జీవితంలో విద్యా ఉద్యోగవకాశాలలో ఎంతో తోడ్పడతాయన్నారు. అన్నింటికి మించి క్రమ శిక్షణాయుత జీవితం అలవడుతుందని అన్నారు. ఈ ఎన్.సి.సి ద్వారా యువత దేశభక్తి గల పౌరులుగా తయారవుతారని తెలిపారు. ఈ కోర్సు పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్లు పొందిన పాఠశాల క్యాడెట్ లను పాఠశాల యజమాన్య కమిటీ చైర్మన్ సీస గోవర్ధన్, ఆర్మీ అధికారులు భాషా, నిఖిల్.,ఉపాధ్యాయులు మంద సోమరాజు, హరినాథ్ రెడ్డి, మురళి, శ్యామసుందరి, శేఖర్, సాంబశివ, కాజా అలీ, నవీన్, వేణు, మేరీ స్వరూపారాణి, కవిత, లక్ష్మమ్మ, మీరా, సిఆర్పి తిరుపతి తదితరులు అభినందించారు. అలాగే సర్టిఫికెట్లు అందుకున్న వారిలో క్యాడెట్లు సీస వైష్ణవి, అర్చన, భాను, శ్రీ జశ్విని, శివకృష్ణ, హేమంత్, భారత్ తదితరులు ఉన్నారు.

## నూతన ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయకులు



బోనకల్, జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధి: మండలానికి నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బి సాయికుమార్ ను శనివారం సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ.. నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలను పొందాలన్నారు. అంకితభావంతో పనిచేసి ఉన్నత శిఖిరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఎస్ఐను కలిసిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావు, ఆళ్లపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు, మండల నాయకులు మాతంగి శ్రీనివాసరావు, ఆకెన పవన్, యంగల గిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన జడ్జి కార్తీక రెడ్డి



ఎర్రుపాలెం జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధి :ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడు గ్రామంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన మధిర జడ్జి కార్తీక రెడ్డి. ఈ సందర్భంగా కళాశాలలో ఉన్నటువంటి బాత్రూంలను పర్యవేక్షించి అమ్మాయిలకి, అబ్బాయిలకి వేరువేరుగా ఉన్నాయని వాటి పరిశుభ్రతను గమనించి లోపాలను సరిదిద్దుకోవడానికి సిఫారసు చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ నందు ప్రతిభా పురస్కారాలు



మధిర జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల నందు శ్రీ పారుపల్లి వెంకటేశ్వరరావు శ్రీమతి సత్యాంబ దంపతులచే గత సంవత్సరం ఉత్తమ ప్రతిభ సాధించిన ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకుప్రథమ ,ద్వితీయ నగదు బహుమతులు 20 మంది విద్యార్థులకు అందజేసి నారు. ఈ కార్యక్రమమునకు పాఠశాల హెచ్ఎం శ్రీమతి ఎన్ స్వప్న అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమంలో కాలం వీరభద్రం బోడేపడి శేషగిరి , విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ నందు ప్రతిభా పురస్కారాలు




మధిర జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోజడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల నందు శ్రీ పారుపల్లి వెంకటేశ్వరరావు శ్రీమతి సత్యాంబ దంపతులచే గత సంవత్సరం ఉత్తమ ప్రతిభ సాధించిన ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకుప్రథమ ,ద్వితీయ నగదు బహుమతులు 20 మంది విద్యార్థులకు అందజేసినారు. ఈ కార్యక్రమమునకు పాఠశాల హెచ్ఎం శ్రీమతి ఎన్ స్వప్న అధ్యక్షత వహించినారు. ఈ కార్యక్రమంలో కాలం వీరభద్రం బోడేపడి శేషగిరి , విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం



మధిర జూన్ 24 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం వర్తక సంఘం లో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు ప్రతి శనివారం అ న్న గోవిందం జరుగును. ఈరోజు అన్నదానం దాతలు శ్రీమాన్ దిట్టకవి వెంకట అనంత స్వామి పెద్దవరం,గుంటూరు జిల్లా) శ్రీమాన్ గోవర్ధనం వేణుగోపాల కృష్ణమాచార్యులు ధర్మపత్ని పద్మజ,శ్రీమాన్ దాచేపల్లి రాము ధర్మపత్ని నాగమణి, శ్రీమాన్ భవిరిశెట్టి రవికుమార్ ధర్మపత్ని లక్ష్మీ అలేఖ్య శ్రీమాన్ తాళ్లూరి సుబ్బమ్మ మరియు వారి కుమారుడు -కోడలు శ్రీమాన్ శ్రీనివాసరావు- పార్వతి వారిఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వాహకులు ప్రారంభించారు ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఈ శనివారం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పేదలకు అన్నదానం చేయటం అన్నం పరబ్రహ్మ స్వరూపిణి అన్నదానం చేయటం వల్ల ఆ వెంకటేశ్వర స్వామి దేవుని అందరకు ఉండాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, దాచేపల్లి రాము తదితరులు మరియు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారులి

## సూపర్ రెస్పాన్స్ తో
# దూసుకు పోతున్న నిఖిల్ "స్పై" ట్రైలర్!





టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ వరుస ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ తో దూసుకు పోతున్నాడు. నిఖిల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ స్పై యాక్షన్ థ్రిల్లర్ SPY మూవీ జూన్ 29, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో విడుదల కి సిద్ధం అవుతోంది. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. నిన్న రిలీజైన ట్రైలర్ ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకుంటుంది. ట్రైలర్ కు యూ ట్యూబ్ లో ట్రిమెండస్ రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటి వరకూ 10 మిలియన్స్ కి పైగా వ్యూస్ ను సొంతం చేసుకుంది. ప్రముఖ ఎడిటర్ గ్యారీ బీ హెచ్ దర్శకుడు గా వ్యవహరిస్తున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ చిత్రం U/A సర్టిఫికెట్ పొందింది. ఈ చిత్రంలో ఐశ్వర్యా మీనన్ కథానాయికగా నటించింది. ఆర్యన్ రాజేష్, సన్యా ఠాకూర్, మకరంద్ దేశ్‌పాండే, అభినవ్ గోమతం మరియు ఇతరులు సహాయక పాత్రలు పోషించారు. కె రాజశేఖర్ రెడ్డి ఈ చిత్రానికి కథ అందించడమే కాకుండా నిర్మించారు. శ్రీచరణ్ పాకాల, విశాల్ చంద్రశేఖర్ స్వరాలు సమకూర్చారు.

# 2024 సమ్మర్..ఆ నలుగురిది సమరమే!




2023 సమ్మర్ కాస్త చప్పగానే సాగింది. రెండు..మూడు సినిమాలు మినహా బాక్సాఫీస్ ని షేక్ చేసిన స్ట్రెయిట్ సినిమాలేతే లేవు. బరిలో స్టార్ హీరోలు కూడా లేకపోవడంతో! సమ్మర్ అంత కిక్ ఇవ్వలేదన చెప్పాలి. మాలీవుడ్ కంటెంట్ టాలీవుడ్ ని ఏలిందనొచ్చు. ఇక తదుపరి లైనప్ జులై నుంచి దసరా వరకూ కొన్ని సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. అటుపై క్రిస్మస్..సంక్రాంతి టార్గెట్ గా మరికొన్ని చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. ఇక 2024 సమ్మర్ మాత్రం రసవత్తరంగానే కనిపిస్తుంది. అగ్ర హీరోలంతా క్యూలో కనిపిస్తున్నారు. ఓ సారి వాటి లైనప్ చూస్తే..యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వంలో భారీ అంచనాల మధ్య 'దేవర' తెరెక్కుతోన్న సంగతి తెలిసిందే. నవంబర్ లోగా షూటింగ్ పూర్తిచేసి ప్రకటించిన ఏప్రిల్ 5వతేదీకే రిలీజ్ చేయాలని ముందుకు కదులుతున్నారు. పక్కా ఆ తేదికి ప్రేక్షకుల ముందుకొచ్చేస్తుంది. ఇక పాన్ ఇండియా చిత్రం పుష్ప-2 కూడా సమ్మర్ బరిలోనే దిగే అవకాశం ఉంది. సంక్రాంతి రిలీజ్ అనుకుంటున్నారు గానీ వీలుపడదు. అప్పుడు ప్రత్యేకంగా కొన్ని సినిమాలు రిలీజ్ అవుతాయి. వీటితో పాటు అనువాద సినిమాలు ఎక్కువగానే ఉంటాయి. 'పుష్ప-2' పాన్ ఇండియా రిలీజ్ కాబట్టి పోటీలేని సమయాన్ని చూసుకుని రిలీజ్ చేయాలి. ఆ లెక్కలో సినిమా సమ్మర్ లోనే వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ -శంకర్ కాంబినేషన్ లో రూపొందుతున్న'గేమ్ ఛేంజర్' కూడా సమ్మర్ కే ఫిక్సై అవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే షూటింగ్ క్లైమాక్స్ కి చేరింది. ఈ చిత్రం రిలీజ్ కూడా వేసవి అయితే అనుకూలంగా ఉంటుందని మేకర్స్ భావిస్తున్నారుట. ఇక సూపర్ స్టార్ మహేష్ 28వ చిత్రం కూడా సమ్మర్నే టార్గెట్ చేసినట్లు వినిపిస్తుంది. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమా షూటింగ్ ఇదే ఏడాది పూర్తిచేయాలన్నది ముందు ప్లాన్. కానీ ఇప్పుడా ప్లాన్ మారినట్లు సమాచారం. షూటింగ్ పూర్తిచేయడానికే మరో ఆరునెలలు సమయం పడుతుందిట. ఆ లెక్కన పోస్ట్ ప్రొడక్షన్ పూర్తవ్వడానికి రెండు నెలలు తప్పనిసరి. ఈ నేపథ్యంలో ఈసినిమా కూడా వేసవిలోనే రిలీజ్ అవుతుందని ఊహాగానాలు వస్తున్నాయి.

# బ్రో' టీజర్ కి ముహూర్తం ఫిక్స్ అయిందా ?




పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ లు తొలిసారిగా కలిసి నటిస్తున్న లేటెస్ట్ మూవీ బ్రో. తమిళ హిట్ మూవీ వినోదయ సిత్తమ్ కి రీమేక్ గా రూపొందుతోన్న ఈ ఫాంటసీ యాక్షన్ మూవీని సముద్రఖని తెరకెక్కిస్తుండగా దీనిని గ్రాండ్ లెవెల్లో పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, జీ స్టూడియోస్ సంస్థలు నిర్మిస్తున్నాయి. ఎస్ థమన్ సంగీతం అందిస్తున్న బ్రో లో ప్రియా ప్రకాష్ వారియర్, కేతిక శర్మ, తనికెళ్ళ భరణి, రాజా చెంబోలు, రోహిణి, సుబ్బరాజు తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. ఆల్మోస్ట్ షూటింగ్ చివరి దశకు చేరుకున్న ఈ మూవీ నుండి ఇప్పటికే రిలీజ్ అయిన పవన్, సాయి తేజ్ ల ఫస్ట్ లుక్ పోస్టర్స్ తో పాటు మోషన్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుని మూవీ పై మంచి అంచనాలు ఏర్పరిచాయి. అయితే విషయం ఏమిటంటే, బ్రో ఫస్ట్ లుక్ టీజర్ ని మరొక రెండు లేదా మూడు రోజుల్లో ఆడియన్స్ ముందుకి తీసుకువచ్చేందుకు మేకర్స్ సిద్ధమయ్యారని, దానికి సంబంధించి నేడు ఒక అప్ డేట్ కూడా రానుందని తెలుస్తోంది. కాగా ఈ మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి జులై 28న గ్రాండ్ లెవెల్లో విడుదల చేయనున్నారు.

# ఆర్ యు రెడీ అంటున్న బాహుబలి భామ..!




బాహుబలి సినిమా లో ఇరుక్కుపో సాంగ్ తో పాపులర్ అయిన నోరా ఫతేహి బాలీవుడ్ లో వరుస అవకాశాల తో అదరగొట్టేస్తుంది. స్పెషల్ సాంగ్స్ కి పర్ఫెక్ట్ ఆప్షన్ గా అమ్మడు బీ టౌన్ ఆడియన్స్ ని అలరిస్తుంది. సినిమా ల్లోనే కాదు మ్యూజిక్ వీడియోస్ తో కూడా ప్రేక్షకులను అలరిస్తుంది. పర్ఫెక్ట్ హీరోయిన్ మెటీరియల్ అయిన నోరా కేవలం స్పెషల్ సాంగ్స్ కే పరిమితం అవడం అన్ లక్కీ అనిపిస్తున్నా ఆ సాంగ్స్ తోనే అమ్మడు రచ్చ రంబోలా చేస్తుంది. ఈమధ్య కాలం లో స్పెషల్ సాంగ్స్ తో నోరా ఫతేహి తెచ్చుకున్న క్రేజ్ మరే హీరోయిన్ తెచ్చుకోలేద ని చెప్పొచ్చు. ఇక లేటెస్ట్ గా మరో మ్యూజిక్ వీడియో తో ప్రేక్షకుల ను అలరించడానికి సిద్ధమైంది నోరా ఫతేహి. ఆర్ యు రెడీ అంటూ సెక్సీ ఇన్ మై డ్రెస్ అనే సంగ్ తో అమ్మడు ఒక మ్యూజిక్ వీడియో చేసింది. బ్లాక్ అండ్ బోల్ లుక్స్ తో గ్లామర్ షో అంటే ఇదే అనిపించేలా నోరా హాట్ ట్రీట్ అందిస్తుంది. ముఖ్యంగా తన పరువాల వల్లో ఆడియన్స్ చిక్కుకునేలా అమ్మడు చేస్తున్న స్కిన్ షో ఎంతటి వారినైనా సరే డిస్టర్బ్ చేస్తుంది. నోరా ఫతేహి సెక్సీ ఇన్ మై డ్రెస్ అనే మ్యూజిక్ వీడియో ని తన యూట్యూబ్ ఛానెల్ లో రిలీజ్ చేస్తుంది. అయితే దీని కి ప్రమోషన్ గా అమ్మడు ఆ సాంగ్ లోని స్టిల్స్ ని సోషల్ మీడియా లో షేర్ చేసింది. ఒకటి బ్లాక్ డ్రెస్ లో అమ్మడు టాప్ లేపే అందాల తో దుమ్ముదులిపేయగా సెక్సీ ఇన్ మై డ్రెస్ పోస్టర్ లో రెడ్ డ్రెస్ లో నోరా ఫతేహి హాట్ క్వీన్ గా దర్శనమిచ్చింది. ఈ మ్యూజిక్ వీడియో తో నోరా మరోసారి యూట్యూబ్ ని షేక్ చేయడం పక్కా అని చెప్పొచ్చు. నోరా సోషల్ మీడియా లో షేర్ చేసిన ఫోటోస్ చూసి నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. రెడ్ వైన్ లా ఉన్నావని.. ఎప్పుడూ యూనిక్ లుక్స్ తో అలరిస్తావంటూ రకరకాల కామెంట్స్ తో అమ్మడి ఇన్ బాక్స్ నింపేస్తున్నారు. మరి నోరా చేస్తున్న ఈ మ్యూజిక్ వీడియో ఎలాంటి రెస్పాన్స్ తెచ్చుకుంటుందో చూడాలి. బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోల కు క్రేజ్ ఎక్కువ. అక్కడ అందాల భామలంతా కూడా సినిమాల తో సంబంధం లేకుండా మ్యూజిక్ వీడియోస్ తో అలరిస్తారు. నోరా కూడా ఈ ప్రయత్నాల్లో ఎంత వరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

# గుంటూరు కారం... మళ్లీ మొదటికి వచ్చిన కథ!



మహేష్ బాబు.. త్రివిక్రమ్ సినిమా ప్రకటించిన సమయం లో హీరోయిన్ గురించి పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అయితే సినిమా యొక్క పూజా కార్యక్రమాల సమయం లోనే సినిమా లో హీరోయిన్ గా పూజా హెగ్డే నటించబోతున్నట్లుగా పేర్కొన్నారు. ఆ తర్వాత సెకండ్ హీరోయిన్ రోల్ లో ఎవరు నటిస్తారు అనే చర్చ చాలా రోజులు జరిగింది. సెకండ్ హీరోయిన్ పాత్ర గురించి చాలా మంది చాలా రకాలుగా ప్రచారం చేశారు. చివర కు సెకండ్ హీరోయిన్ పాత్రకు గాను ట్రెండీ బ్యూటీ శ్రీ లీల ను ఎంపిక చేయడం జరిగింది. ఆ సమయంలో చాలా మంది శ్రీలీల కు ప్రస్తుతం ఉన్న క్రేజ్ నేపథ్యం లో ఎందుకు సెకండ్ హీరోయిన్ గా నటించేందుకు ఒప్పుకుందంటూ విమర్శలు చేశారు. మహేష్ బాబు కూడా అదే ఫీల్ అయ్యారేమో... అందుకే సెకండ్ హీరోయిన్ రోల్ కోసం తీసుకున్న శ్రీ లీల ను మొదటి హీరోయిన్ గా మార్చేశారు. పూజా హెగ్డే ను పక్కకు తప్పించారు అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఆ విషయమై అధికారికంగా ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇక హీరోయిన్ కథ మళ్లీ మొదటికి వచ్చింది. సెకండ్ హీరోయిన్ శ్రీలీల కాస్త ఫస్ట్ హీరోయిన్ అయ్యింది. కనుక సెకండ్ హీరోయిన్ ఎవరు అంటూ మళ్లీ చర్చ మొదలు అయ్యింది. ప్రధానంగా ఇద్దరు పేర్లు చిత్ర యూనిట్ సభ్యుల మధ్య నలుగుతున్నట్లుగా సమాచారం అందుతోంది. విరూపాక్ష సినిమా తో సక్సెస్ దక్కించుకున్న సంయుక్త మీనన్ మరియు ప్రభాస్.. మారుతి సినిమా లో నటిస్తున్న మాళవిక మోహనన్ లలో ఒకరు మహేష్ కు జోడీ గా సెకండ్ హీరోయిన్ గా గుంటూరు కారం సినిమా లో నటించబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై క్లారిటీ రావాల్సి ఉంది.




# నాగ చైతన్య నెక్స్ట్ కోసం స్టార్ హీరోయిన్!



టాలీవుడ్ యంగ్ హీరో, అక్కినేని నాగ చైతన్య చివరిసారి గా కస్టడీ మూవీ లో కనిపించారు. ఈ చిత్రం ప్రేక్షకులని ఆకట్టుకోవడం లో విఫలం అయ్యింది. ఇప్పుడు నాగ చైతన్య ప్రేమమ్ మరియు సవ్యసాచి చిత్రాలను తెరకెక్కించిన డైరక్టర్ చందూ మొండేటి తో మరోసారి చేతులు కలపనున్నారు. ఈ చిత్రం కి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ చిత్రం లో హీరోయిన్ కోసం స్టార్ హీరోయిన్ అయిన కీర్తి సురేష్ ను తీసుకున్నట్లు తెలుస్తోంది. మహానటి చిత్రం లో నాగ చైతన్య, కీర్తి సురేష్ లు నటించారు. ఇప్పుడు ఒక పీరియడ్ రొమాంటిక్ డ్రామా కోసం వీరిద్దరూ కలసి పని చేయనున్నారు. కీర్తి సురేష్ చివరిసారిగా దసరా చిత్రంలో కనిపించింది. ఆమె తమిళ పొలిటికల్ డ్రామా మామన్నన్ రిలీజ్ కి రెడీ అవుతోంది. అంతేకాక మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న భోళా శంకర్‌లో కీర్తి సురేష్ చిరంజీవి కి సోదరిగా కూడా కనిపించనుంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989